

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

# కరీంనగర్


పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 28 నవంబర్ 2025 16 పేజీలు

నేటి దినపత్రిక సూర్య www.suryaa.com 19వ వసంతంలోకి


# పల్లెల్లో నెలకొన్న ఎన్నికల సందడి



**సూర్య, ముస్తాబాద్**

రాజకీయంగా కొన్నాళ్లుగా నిశ్శబ్దంగా ఉన్న పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చలు ప్రారంభమయ్యాయి. గ్రామపంచాయతీ ఎన్నికలను డిసెంబర్ 11,14,17 మూడు విడుతలల్లో నిర్వహించాలని ఎన్నికల సంఘం ఆదేశించడంతో పల్లెల్లో స్థానిక సంస్థల ఎన్నికల వాతావరణం నెలకొంది. ఏ చౌరస్తాల్లో చూసినా ఏ పార్టీ నుంచి ఎవరెవరు బరిలో ఉంటారనే చర్చలు జోరందుకున్నాయి.

- పట్టణాలు విడిచి పల్లె బాట పట్టిన నాయకులు
- యువతను విందులు,వాగ్దానాలతో ఆకర్షిస్తున్న వైనం
- అక్క, చెల్లె, బావ అంటూ పలకరింపులు

2లో

### పంచాయతీ ఎన్నికల తొలి విడత నోటిఫికేషన్లు జారీ,

# నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

### - నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా రాష్ట్ర ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్‌ను అను సరిస్తూ కరీంనగర్ జిల్లాలో తొలి విడత సర్పంచ్, వార్డు స్థానాలకు రిటర్నింగ్ అధికారులు గురువారం నోటిఫి కేషన్లు జారీ చేశారు.తొలి విడతలో కరీంనగర్ రెవెన్యూ డివిజన్ పరిధిలోని గంగాధర, రామడుగు, చొప్పదండి, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ మండలా ల్లోని 92 సర్పంచ్, 866 వార్డు మెంబర్ల స్థానాలకు గురువారం నోటిఫికేషన్ విడుదల చేసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రారంభించారు. ఈ నేపథ్యంలో రామడుగు మండలం వెదిర గ్రామ పంచాయతీ కార్యా లయంలో వెదిర, వెలిచాల గ్రామాల పంచాయతీ ఎన్నికలకు సంబంధించి ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి సందర్శించారు. నామినేషన్ స్వీకరణ కేంద్రం లో సదుపాయాలు పరిశీలించారు. నామినేషన్ పత్రాల స్వీకరణకు చేసిన ఏర్పాట్లు గమనించి పలు సూచనలు చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను పరిశీలిస్తూ, (మిగతా 2లో)




### కొలువు నర్సన్నది..


# జీతం రాజన్నది.!

- ఇష్టారాజ్యంగా బదిలీలు, పదోన్నతులు, జీతాల చెల్లింపులు
- రాజకీయ ఒత్తిళ్లతో నలుగుతున్న ఉద్యోగులు
- దేవాదాయ నియమ, నిబంధనలకు తూట్లు
- తెర వెనుక ' రహస్య రాజకీయం '
- భక్తులతో పాటు స్థానికంగా తీవ్ర చర్చ

2లో

**సూర్య, వేములవాడ**





Office of the Commissioner,
Endowments Department,
A.P., Hyderabad.

Circular No.23 In Re.No.A1/16590/2007, Dated: 18-05-2007.

Sub: Endowments Department - Temple Establishment - Promotion to the employees of temples in their parent institutions in the vacancies - Certain instructions issued.

It is brought to the Commissioner's notice that in case of employees under different categories in major temples who are working in other temples on transfer, when vacancies are arising in their parent temples/institutions, they are not being filled up by giving promotion though they are seniors with a reason that they are not working in the ... temple. This ... correct and the employees right to promotion cannot be infringed. The employees may work anywhere in the temples as per orders, but their lean shall continue in their parent institution only and they shall continue to receive the benefits entitled to them. Therefore, whenever vacancies arise in the higher cadre, they should be filled up with the senior most even if they are working in other temples, provided they are eligible in all respects.

When the parent temple gives promotion to an employee who is working in another temple on transfer, that should be affected by the borrowing (transferred) temple and the salary in the next cadre is to be paid to such employees. The concept of paper promotion should not be there. If there is no post available in the higher cadre in the borrowing (transferred) temple, the concerned Executive Officer shall take the permission of the Commissioner to repatriate such employee to his/her parent Institution so as to enable such employee to reap the benefits accrued to him.

The above instructions should be kept in view while dealing with the service matters of the employees working in temples/institutions/endowments. Any deviation of these instructions will be viewed seriously.

Sd/- P.Sundara Kumar

# పల్లెల్లో నెలకొన్న ఎన్నికల సందడి

**సూర్య, ముస్తాబాద్**

**- పట్టణాల నుండి పల్లెల వైపు మలుపు...**

తెలంగాణలో స్థానిక ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో అనేక రాజకీయ నాయకులు, కార్యకర్తలు పట్టణాలు వదిలి పల్లెల్లోకి షిఫ్ట్ అవుతున్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గెలుపు సాధించి స్థానిక అధికారం పొందడానికి పట్టణ నేతలు గ్రామీణ ప్రాంతాల్లో చురుకుగా పర్యటిస్తున్నారు. ఈ కసరత్తు పల్లెల్లో రాజకీయ ఉత్కంఠను పెంచుతూ, పార్టీల మధ్య పోటీని తీవ్రతరం చేస్తోంది

**- పట్టణాల నుండి పల్లెల్లోకి రావడానికి కారణాలు...**

ప్రధానంగా హైకోర్టు ఆదేశాలతో ఎన్నికలు జరగడం, రిజర్వేషన్ల మార్పులు పట్టణ నేతలను ఆకర్షిస్తున్నాయి. ప్రత్యేక అధికారుల పాలనలో అభివృద్ధి మందగించడంతో ప్రజలు స్థానిక నాయకులను కోరుకుంటున్నారు, దీంతో పట్టణ నేతలు పల్లెల్లో బలపడాలని ప్రయత్నిస్తున్నారు. యువతకు విందులు,అభివృద్ధి వాగ్దానాలు చేస్తూ పట్టణాల నుండి వచ్చిన నేతలు ఓటర్ల మద్దతు సాధిస్తున్నారు. ఉదయం నుంచే పల్లెల్లో పర్యటిస్తూ అక్క,అన్న,చెల్లి, తమ్ముడు అంటూ పలకరించి



యోగక్షేమాలు తెలుసుకుంటున్నా రు. నాయకులు పల్లె బాటపట్టడంతో గ్రామీణంలో ముందస్తుగానే ఎన్నికల సందడి ఏర్పడింది.

# కొలువు నర్సన్నది..జీతం రాజన్నది.!

**సూర్య, వేములవాడ:**

వేములవాడ రాజన్న, యాదాద్రి శ్రీ లక్ష్మి నరసింహస్వామి ఆలయంలో ఉద్యోగుల బదిలీలు, పదోన్నతులు, వారికి చెల్లించే జీతభత్యాలపై భక్తులతో స్థానికంగా చర్చ నెలకొంది. వేములవాడ రాజన్న ఆలయం, యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఓ రాజకీయ రహస్యం నడుస్తుంది. నిత్యం కొత్త కొత్త వ్యవహారాలు, రాజకీయాల, అధికారుల ఇష్టారాజ్య తీరు విమర్శలకు దారితీస్తుంది. బదిలీల నిషేధం ఎత్తివేయగానే దేవాదాయయ శాఖలో పెద్దఎత్తున మార్పులు చోటు చేసుకున్నాయి. బదిలీల విషయంలో దేవాదాయ నిబంధనలో ఉన్నట్లు ఉద్యోగులను ఒకే స్థాయి దేవాలయాల్లోనే మార్చాలి. కానీ ఇక్కడ ఆ నిబంధనలకు తూట్లు పొడుస్తున్నారు. వేములవాడ, యాదాద్రి, భద్రాచలం,పెద్ద దేవాలయాలు ఉన్నాయి, బదిలీలను అధికారులే ఇష్టానుసారం చేసి బదిలీలు చేశారు. వేములవాడలో ఏఈఓగా పనిచేసిన ఉద్యోగి యాదాద్రికి బదిలీ కాగా, అక్కడ పనిచేస్తుండగానే సీనియారిటీ ఆధారంగా డీఈఓ పదోన్నతి వచ్చింది. ప్రమోషన్ వచ్చినవారిని మాత్ర దేవాలయంలోని ఖాళీ పోస్టుకు పంపాలి. వేములవాడలో ఆ పోస్టు ఖాళీ ఉన్నప్పటికీ భర్తీ చేయలేదని విమర్శలు వినిపిస్తున్నాయి. సదరు ఉద్యోగి గత ప్రభుత్వంలో పనిచేశాడన్న



కారణంతో, వేములవాడకు తిరిగి పంపవద్దని స్థానిక ప్రజాప్రతినిధి స్పష్టంగా చెప్పాడన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఫలితంగాయాదాద్రిలో డీఈఓ పోస్టు లేకున్నప్పటికి, అక్కడే కొనసాగుతుండడం గమనార్హం. అయితే, జీతం మాత్రం వేములవాడ ఆలయ ఖజానా నుంచే చెల్లిస్తుండడం ఆశ్చర్యం. ఇది పూర్తిగా దేవాదాయ శాఖ నియమ, నిబంధనలుఉల్లంఘనగా ఉద్యోగులు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదిలావుంటేమరో సీనియర్ అసిస్టెంట్ సైతం యాదాద్రిలో పనిచేస్తున్నారు. వేములవాడలో సూపరింటెండెంట్ పోస్టు ఖాళీ కావటంతో పేపర్ ప్రమోషన్ ఇచ్చినప్పటికి, యాదాద్రిలో ఆ పోస్టు లేకపోవటం, వేములవాడకు తిరిగి పంపకపోవటం వల్ల ప్రమోషన్ అమలుకాలేదు. అందుకు ఓ ప్రజాప్రతినిధి అడ్డుగా నిలుస్తున్నాడనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

ప్రస్తుతం వేములవాడ ఆలయ అభివృద్ధి పనులు వేగంగా నడుస్తున్నాయి. అయితే వేములవాడ ఆలయంలో కీలక డీఈఓ పోస్టు ఖాళీగా ఉన్నప్పటికి, ఆ పోస్టులో పనిచేయాల్సిన ఉద్యోగి యాదాద్రిలో విధులు నిర్వహిస్తూ, వేములవాడ రాజన్న దేవస్థానం నుండి జీతంపొందడం ఇటు పట్టణ ప్రజలను, భక్తులలో ఆశ్చర్యం రేపింది. కాగా, యాదాద్రి దేవాలయానికి ఐఏఎస్ స్థాయి అధికారి ఉన్నప్పటికిజరుగుతున్న పరిణామాలపై దృష్టి లేకపోవడం సందేహాలకు తావిస్తుంది. 2007 సర్క్యులర్ నం. 23 ప్రకారం ఒక్కో ఆలయ ఉద్యోగికి ఆ ఆలయమే జీతం చెల్లించాల్సి నప్పటికి, రాజన్నయ క్షేత్రంలో పరిస్థితి పూర్తిగా భిన్నంగా ఉంది. కొలువు యాదాద్రిలో,జీతం వేములవాడలోఇస్తున్న తీరు అనుమానాలకు తావిస్తోంది. ఎవరికి ఇష్టం వచ్చినట్లు వారు బదిలీలు, పదోన్నతులు, జీతాల చెల్లింపుల వెనక రాజకీయ ఒత్తిడి ఉందనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. దీనిపై ఉద్యోగులు, భక్తులు, పట్టణ ప్రజలలో వ్యతిరేఖ జ్వాలలు రేకెత్తుతున్నాయి. దేవాలయ వ్యవస్థ పూర్తిగా రాజకీయ నీడలో బందీగా మారుతుందని, దీంతోభక్తుల విశ్వాసం దెబ్బతినే ప్రమాదం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాంటి పరిణామాలను ఆదిలోనే అడ్డుకట్ట వేయాలని ఉద్యోగులు కోరుతున్నారు.

## కరీంనగర్ జిల్లాలో ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రత్యేక శిబిరం

**సూర్య కరీంనగర్**

కరీంనగర్ టీఎన్జీవోల సంఘ భవనంలో తెలంగాణ ఎన్జీవోల సంఘం ఆధ్వర్యంలో మహిళల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రత్యేక ఆరోగ్య మహిళా శిబిరం గురువారం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ప్రారంభించారు. అపోలో రీచ్ ఆసుపత్రి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, వాసన్ ఐ కేర్ సౌజన్యంతో, తెలంగాణ ఎన్జీవోల సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలోని ఈ కార్యక్రమంలో సుమారు 300 మంది అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు మరియు ఇతర ఉద్యోగులు పాల్గొని రక్తపోటు, షుగర్, కంటి పరీక్షలు తదితర వైద్య సేవలను పొందారు. ఈ సందర్భంగా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ"అంగన్వాడి టీచర్లు, హెల్పర్ల ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా ఎన్జీవోల సంఘం చేపట్టిన ఈ సామాజిక కార్యక్రమం ప్రశంసనీయం. భవిష్యత్తులో ఇటువంటి ప్రజాప్రయోజన కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలి" అని తెలిపారు. టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ "మహిళ ఆరోగ్యం కుటుం బానికి, సమాజానికి ఆధారం. ఈ ఆరోగ్య శిబిరం నిర్వహణకు సహకరించిన జిల్లా కలెక్టర్ కి, డిఎంహెచ్వోకి, అపోలో రీచ్ ఆసుపత్రికి, వాసన్ ఐ కేర్ సిబ్బందికి, కార్యక్రమానికి విచ్చేసిన ఉద్యోగులకు ఎన్జీవోల సంఘం తరపున కృతజ్ఞతలు" తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సంగేం లక్ష్మణ్ రావు, గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షులు మడిపల్లి కాళీ చరణ్ గౌడ్, జిల్లా కోశాధికారి కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సహాధ్యక్షులు ఒంటెల



రవీందర్ రెడ్డి, డిఎంహెచ్వో వెంకటరమణ, ప్రోగ్రాం ఆఫీసర్ ఉమాశ్రీ, సనా నజవేరియా, పట్టణ అధ్యక్షులు మారుపాక రాజేశ్ భరద్వాజ్, మహిళా జేఏసీ నాయకులు ఇరుమల్ల శారద, సునీత, సరిత, విజయలక్ష్మి, లలిత మేరీ, రమణ స్వరూప, లక్ష్మీ, భాగ్యలక్ష్మి, ఉర్మిళ, అస్గర్ అలీ, వాస్తవి గౌడ్, కోమ్మెర శ్రీనివాస్ రెడ్డి, లవ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల తొలి విడత నోటిఫికేషన్లు జారీ, నామినేషన్ల స్వీకరణ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

సపోర్టింగ్ స్టాఫ్ సరిపడా ఉన్నారా అని ఆరా తీశారు. నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్ లో నమోదు చేయాలని కలెక్టర్ సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, విధుల్లో ఉన్న ప్రభుత్వ సిబ్బంది నామపత్రాలు దాఖలు చేసే విషయంలో అభ్యర్థులకు అవసరమైన సహకారం అందించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తు.చ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నా, ఉన్నతాధికారులను సంప్రదించాలని సూచించారు. కలెక్టర్ వెంట రామడుగు తహసిల్దార్ రాజేశ్వరి, ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్, స్థానిక అధికారులు ఉన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి వైపే ప్రజలు

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు: గుగ్గిళ్ళపు రమేష్**

**సూర్య - మానకొండూర్**

రాబోయే స్థానిక ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపిం చడానికి మానకొండూరు మండల ప్రజలు సిద్ధంగా ఉన్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ళపు రమేష్ అన్నారు. గురువారం మానకొండూరు మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు గ్రామాలు అభివృద్ధి కేంద్ర ప్రభుత్వం నిధులతోనే సాధ్యమవుతుందన్నారు. భారతీయ జనతా పార్టీ మాట ఇస్తే తప్పదని బండి సంజయ్ చేసేదే చెప్తాడు,చెప్పేదే చేస్తాడని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం పంచాయతీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటే ఆ గ్రామాలకు 10 లక్షల చొప్పున ప్రోత్సాహక నిధులు ఇస్తానని మాట ఇవ్వడం జరిగిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయిందని ఏ గ్రామానికి అయినా కనీసం రెండు రూపాయల ఖర్చు చేసిందా అని ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యేకు ఊరు బాగు చేయడానికి సొంత నిధులు లేవని ఇప్పుడు ఏకగ్రీవమైతే పంచాయతీలకు ఎమ్మెల్యే 10 లక్షలు ఇస్తానంటే ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్,బీఆర్ఎస్ నేతల ప్రలోభాలకు లోనై పొరపాటున ఆ పార్టీలకు ఓటు వేశారో ఐదేళ్లపాటు నరకం తప్పదని కాబట్టి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని మంచి భవిష్యత్తు కోసం, ఊరు భవిష్యత్తు కోసం మోడీ, బండి సంజయ్ బలపరిచే అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి బిజెపి మండల నాయకులు రాపాక ప్రవీణ్, కత్తి ప్రభాకర్ గౌడ్, అప్పాని తిరుపతి,మీస రమణయ్య, నందగిరి బలరాం, మియాపురం లక్ష్మణాచారి, మార్కొండ రమేష్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులతో కలెక్టర్ భేటీ

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ కు వచ్చిన పంచాయతీ ఎన్నికల జిల్లా పరిశీలకులు, %నూజాూ% మేనేజింగ్ డైరెక్టర్ కె.చంద్రశేఖర్ రెడ్డితో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి రోడ్లు, భవనాల శాఖ అతిథి గృహంలో సమావేశమయ్యారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల సంఖ్య, ఎన్నికలకు ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు. అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకాడే పాల్గొన్నారు.





నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 28 నవంబర్ 2025 3


# ప్రతి వాహనాన్ని పకడ్బందీగా తనిఖీ చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- నామినేషన్ల స్వీకరణను పరిశీలించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్**

**సూర్య రుద్రంగి**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దులో రుద్రంగి మండల కేంద్రం జిల్లా సరిహద్దులో ఏర్పాటు చేసిన ఎస్ ఎస్ టి ఎలక్షన్ చెక్ పోస్ట్‌ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రతి వాహనాన్ని పకడ్బందీగా తనిఖీ చేయాలని ప్రతి వాహనాన్ని వీడియో చిత్రీకరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం రుద్రంగిలో ఏర్పాటు చేసిన ఆర్వో కేంద్రాన్ని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తనిఖీ చేశారు. హెల్ప్ డెస్క్, పోలీస్ బందోబస్తు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, సపోర్టింగ్స్ స్టాఫ్ సరిపడా ఉన్నారా, నోటీసు బోర్డులపై నోటిఫికేషన్ పత్రాలను ప్రదర్శించారా అని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్లో నమోదు చేయాలన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తుచ తప్పకుండా పాటిస్తూ, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఎలాంటి సందేహాలు ఉన్నాపై అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ శేషాద్రి, తహసీల్దార్ పుష్పలత, ఎంపీడీఓ నటరాజ్, సీఐ వెంకటేశ్వర్లు, ఎలక్షన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు

**- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే**

**- ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి పాటించాలి**

**- సోషల్ మీడియాపై నిఘా కఠినతరం చేయాలి**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పోలీస్ అధికారులతో పంచాయితీ ఎన్నికలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ జిల్లాలో మూడు విడుతలలో జరిగే ఎన్నికలకు పూర్తి స్థాయి పటిష్ట భద్రత ఏర్పాట్లు చేసి, ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఇప్పటికే అనుభవం ఉన్న అధికారులు,సిబ్బంది నూతనంగా విధుల్లో ఉన్న సిబ్బందికి మార్గదర్శనం చేస్తూ సమన్వయంతో పని చేయాలని సూచించారు.ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరించే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తూ,ఎన్నికల ప్రవర్తన నియమావళి పకడ్బందీగా అమలు చేయాలని ఆదేశించారు.అక్రమ మద్యం,నగదు, ఉచితాల పంపిణీపై నిఘా ఉంచుతూ,ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు,డైనమిక్ చెక్ పోస్ట్‌లు పెట్టి తనిఖీలు చేపట్టాలని ఆదేశించారు. నామినేషన్ కేంద్రాలు, పోలింగ్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసి, ఎలాంటి అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని,జిల్లాలోని క్రిటికల్ పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచుతూ,అధికారులు తరచుగా పర్యటిస్తూ పరిస్థితులను నియంత్రణలో ఉంచాలని తెలిపారు.ఎన్నికల అనంతరం నిర్వహించే విజయోత్సవ ర్యాలీలపై కూడా ప్రత్యేక నిఘా ఉంచి, ప్రజా శాంతి భద్రతలకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సందర్భంగా గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నేరస్తులతో పాటు, ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడేవారు,రౌడీ షీటర్స్ పై,శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై నిఘా ఉంచి,అవసరం అయితే బైండోవర్ చేయాలని ఆదేశించారు.

**- సోషల్ మీడియాపై నిఘా మరింత కఠినతరం**

గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా జిల్లాలో సోషల్ మీడియాపై నిఘా కఠినతరం చేసి విద్వేషాలు రెచ్చగొట్టేల, ప్రజలను తప్పుదోవ పట్టించేలా వచ్చే ప్రకటనలు పోస్ట్ చేసిన,షేర్ చేసిన వారితో పాటుగా గ్రూప్ అడ్మిన్‌లపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సిరిసిల్ల డిఎస్పి నాగేంద్ర చారి, ఇన్స్పెక్టర్లు మొగిలి శ్రీనివాస్, వీరప్రసాద్, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, రవి, నాగేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.



## కంట్రోల్ రూమ్ తనిఖీ చేసిన ఎన్నికల సాధారణ పరిశీలకులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్, మీడియా సెంటర్ ను గ్రామ పంచాయితీ ఎన్నికల సందర్భంగా జిల్లాకు కేటాయించిన సాధారణ పరిశీలకులు రవి కుమార్ గురువారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కంట్రోల్ రూమ్, హెల్ప్ లైన్, మీడియా సెంటర్‌ను పరిశీలించి, ఇప్పటి వరకు ఎన్ని ఫిర్యాదులు వచ్చాయో ఆరా తీశారు. అన్ని వివరాలు రికార్డులో రాయాలని, నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు భారతి, ప్రకాష్, డీపీఆర్ఓ లక్ష్మణ్ కుమార్, కంట్రోల్ రూమ్, మీడియా సెంటర్ సిబ్బంది ఉన్నారు.

## ఆక్స్ఫర్డ్ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండల కేంద్రం లోని ఆక్స్ఫర్డ్ ప్రైవేటు పాఠశాలలో గురువారం సరస్వతి దేవి విగ్రహం ప్రతిష్ఠించి పూజలు చేశారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సంతోష్ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## శ్రీవారి సేవలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**సూర్య,వేములవాడ**



తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం వేకువజామున వారి కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు.స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విప్ కుటుంబ సభ్యులకు ఆలయ అర్చకులు వేదాశీర్వచనం అందించారు. ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలంతా పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండాలని, ప్రజా ప్రభుత్వంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలు, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి ఆలయ అభివృద్ధి పనులు ఎలాంటి ఆటంకాలు లేకుండా ముందుకు సాగాలని ఆ ఏడుకొండల వెంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు పేర్కొన్నారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే**

**సూర్య రాజన్న సిరిసిల్ల**



స్థానిక స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో నెలరోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఒక ప్రకటనలో తెలిపారు. పోలీసు యాక్ట్ అమలులో ఉన్న సమయంలో పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరాదని ఆయన తెలిపారు.నిబంధనలకు విరుద్ధిదంగా డి.జె వినియోగించారాదన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించేలా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎస్పీ కోరారు.

## జిల్లాకు చేరుకున్న సాధారణ, వ్యయ పరిశీలకులు

**సూర్య రాజన్న సిరిసిల్ల**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా సాధారణ, వ్యయ పరిశీలకులు పీ రవి కుమార్, కే రాజ్ కుమార్ గురువారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ను మర్యాద పూర్వకంగా కలిసారు.ఈ అధికారులు జిల్లా కేంద్రంలోని పంచాయతీ రాజ్ అతిథి గృహంలో అందుబాటులో ఉంటారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఏమైనా ఫిర్యాదులు చేయాలనుకునే వారు వారిని సంప్రదించవచ్చు.

## ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన "ఎమ్మెల్యే కవ్వంపల్లి" పై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు

**సూర్య, ఇల్లంతకుంట**



ఎన్నికల కోడ్ ఉల్లంగించిన మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణపై చర్యలు తీసుకువాలని రాజన్న సిరిసిల్ల జిల్లా గరిమా అగ్రవాల్ కు పిర్యాదు చేసినట్లు సామాజిక ఉద్యమ కారుడు, ఏమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయితీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముధిని ఎన్నికల కోడ్ ఉంటుందని ఆదేశాలు జారీ చేసిన పట్టించుకోకుండా అధికార కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ ప్రజా స్వామ్య బద్దంగా జరుగవలసిన ఎన్నికలను,ఏకగ్రీవంగా ఎన్నుకోండి రూ.20 లక్షలు ఇస్తామని చెప్పడం,పత్రిక ప్రకటనలు, వాట్సాప్ గ్రూపులో ప్రచారం చేయడం ఎన్నికల కోడ్ ఉల్లంగించడం కాదా అని ప్రశ్నించారు.ప్రజలు చైతన్య వంతులై అధికార రాజ్యాంగ ఫలాలు సామాన్య ప్రజలకు అందేలా ఆలోచన చేయాలని కోరారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
జగిత్యాల
శుక్రవారం 28 నవంబర్ 2025



# సర్పంచ్ నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు

## - జిల్లా ఎస్పి అశోక్ కుమార్ - అభ్యర్థులు ఎన్నికల ప్రవర్తన నియమాలను పాటించాలి

**సూర్య కోరుట్ల రూరల్**



సర్పంచ్ ఎన్నికల మొదటి విడత నామినేషన్ ప్రక్రియ సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశామని అని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ తెలిపారు.మొదటి విడతలో భాగంగా ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలు, వార్డులకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరిగిందని, నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందని అన్నారు.కోరుట్ల పోలీస్ స్టేషన్ పరిదిలోని ఐలాపూర్, పైడిమడుగు గ్రామలో ఏర్పాటు చేసిన నామినేషన్ ప్రక్రియను డిఎస్పితో కలిసి పరిశీలించారు. నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల పరిది నిభందన ఉంటుందని, నామినేషన్ సెంటర్ వద్ద 144 సెక్షన్ అమలులో ఉంటుందని అన్నారు.సర్పంచ్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల నామినేషన్ల దాఖలు సందర్భంలో అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ప్రవర్తన నియమావళి ఎన్నికల కోడ్, వివరాలను కచ్చితంగా పాటించాల్సి ఉంటుందని అన్నారు.

**- సర్పంచ్ అభ్యర్థులకు పోలీసుల సూచనలు**

అభ్యర్థులు అనుమతి పొందిన వాహనాలను మాత్రమే వినియోగించాలి. ఊరేగింపు కార్యక్రమాలు ఎన్నికల నిబంధనలకు లోబడి నిర్వహించాలి. కుల, మత, ప్రాంత, వర్గ విభేదాలు రెచ్చగొట్టే విధంగా ఎవరూ మాట్లాడరాదు. వాహనాలకు లౌడ్ స్పీకర్లు వినియోగించాలంటే సంబంధిత అధికారుల నుండి అనుమతి తప్పనిసరిగా పొందాలి. వాహనాలపై రిటర్నింగ్ అధికారి జారీ చేసిన పర్మిట్ ఒరిజినల్ కాపీతో పాటు వాహనం నంబర్, అభ్యర్థి పేరు ప్రదర్శించాలి. నామినేషన్ కేంద్రంలోకి మొబైల్ ఫోన్లు తీసుకెళ్లడానికి అనుమతి లేదు.నామినేషన్ సమర్పించడానికి ఊరేగింపుతో వచ్చే అభ్యర్థి తన అనుచరులు, మద్దతుదారులు మొదలైన వారు రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి 100 మీటర్ల పరిధి వరకు మాత్రమే అనుమతించబడును. రిటర్నింగ్ అధికారి కార్యాలయంలోకి ప్రవేశం ఎన్నికల నిబంధనల ప్రకారం అభ్యర్థి మరియు మరో ఇద్దరికి మాత్రమే అనుమతించబడుతుంది. ఎస్పీ వెంట డీఎస్పీ రాములు, కోరుట్ల సీఐ సురేష్, ఎస్.ఐ లు చిరంజీవి, రామచంద్రం ఉన్నారు.

# యావర్ రోడ్డు విస్తరణకు సహకరించండి

## - ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డిని కోరిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ ప్రజలకు చాలా రోజుల నుంచి యావర్ రోడ్డు ప్రధాన సమస్యగా మారిందనీ ఈ రోడ్డు విస్తరణకై సహకరించాలని ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డిని కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే గురువారం హైదరాబాద్లో ఆయన కార్యాలయంలో కలిసి యావర్ రోడ్డు విస్తరణ విషయమై వినతిపత్రం అందించారు. 2023లో జగిత్యాల పట్టణానికి సంబంధించి యావర్ రోడ్డు వెడల్పు జరిగితే దానికి ఏ విధమైన పరిహారం ఇవ్వచ్చు అనే విషయమై జిహెచ్ఎంసి, హైదరాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ట్రాన్స్ఫర్ ఆఫ్ డెవలప్మెంట్ రైట్స్ కింద ప్రకారం పేమెంట్ చేసి ఆ హక్కును తీసుకొని అక్కడ కన్స్ట్రక్షన్ చేస్తారనీ అన్నారు. జీవో జగిత్యాల పట్టణానికి సంబంధించి తీసుకురావడం జరిగింది అని అన్నారు. ఈ విషయంలో రాతపూర్వకంగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి పనులు సంక్షేమ పద్దులు రివ్యూ చేసే అధికారం రాష్ట్ర ముఖ్యమంత్రి సలహాదారులకు ఇచ్చారు అని, జగిత్యాల యావర్ రోడ్డు వెడల్పు విషయంలో సుదర్శన్ రెడ్డినీ చొరవ తీసుకోమని కోరడం జరిగిందన్నారు.ఈ విషయమై స్పందిం చిన సుదర్శన్ రెడ్డి సమస్య పరిష్కారానికి వీలై నంత త్వరగా చర్యలు చేపడతామని హామీ ఇచ్చి నట్లు ఎమ్మెల్యే తెలిపారు.జగిత్యాల పట్టణ నియో జకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా అని, అవకాశం ఇచ్చిన ప్రజలకు ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు ఎమ్మెల్యే సంజయ్ కుమార్.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

**- నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్**

**సూర్య మల్లాపూర్**



నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైన నేపథ్యంలో మండల కేంద్రం తో పాటు గొర్రెపల్లి, సాతారం, మొగిలిపేట్, రాఘవపేట, కుస్తా పూర్, కొత్త దాంరాజ్పల్లి గ్రామాలలో నామినేషన్ కేంద్రాలను లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం రిజర్వేషన్ల వివరాలు నోటీసు బోర్డులపై అతికించిన నోటిఫికేషన్ పత్రాలను తనిఖీ చేశారు. ప్రస్తుతం వరకు ఎన్ని నామినేషన్లు స్వీకరించబడ్డాయి, అలాగే నామినేషన్ల ఫార్మ్ ఎంతమంది అభ్యర్థులు తీసుకున్నారనే వివరాలను సంబంధిత అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి పొరపాట్లు జరగకుండా నామినేషన్ల ప్రక్రియను నిర్వహించాలని, నామినేషన్ దరఖాస్తు ఫారాలు తీసుకున్న వారి వివరాలను కూడా రిజిస్టర్లో నమోదు చేయాలని సూచించారు. దాఖలైన నామినేషన్లకు సంబంధించి జిల్లా కేంద్రానికి సకాలంలో రిపోర్టులు పంపించాలని అన్నారు. ఇక్కడ తహశీల్దార్ రమేష్,ఎంపిడివో శ్రీకాంత్, ఎంపివో జగదీష్లు వున్నారు.

## క్షయ వ్యాధి నివారణలో పాలుపంచుకోండి

**- జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్**

**సూర్య మల్యాల**




మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో టీబీ చాంపియన్లకు క్షయ వ్యాధి నిర్మూలనలో తోడ్పాటు అందించడానికి స్వచ్ఛంద సంస్థ సహకారంతో గురువారం శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయ మహమ్మారి వలన ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని, అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో క్షయ వ్యాధి మందులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని, సరియైన పద్ధతిలో మందులు వాడితే ప్రాణాపాయం నుంచి కాపాడుకోవచ్చని తెలిపారు. గతంలో చికిత్స తీసుకొని నయమైనటు వంటి పేషెంట్లను టీబీ ఛాంపియన్స్గా గుర్తించి వారిని క్షయ నిర్మూలనలో భాగస్వాములను చేయడమే ఈ ట్రైనింగ్ యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ మౌనిక, స్వచ్ఛంద సంస్థ సభ్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## గుడికోటను సందర్శించిన సరస్వతి విద్యార్థులు

**సూర్యరాయికల్**



రాయికల్ పట్టణంలోని ప్రఖ్యాత గుడికోట దేవాలయాన్ని గురువారం కోరుట్ల శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులు సందర్శించారు. విద్యార్థులకు కమిటీ సభ్యులు పండ్లు అందజేశారు. ఆలయ విశిష్టతను పురోహితులు మంగోలి సతీష్ శర్మ వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మచ్చ శ్రీధర్, ప్రచార కార్యదర్శి బత్తిని నిరంజన్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కార్యాలయాన్ని పరిశీలించిన కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య కోరుట్ల రూరల్**



మండలంలోని మోహన్ రావుపేట లోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చసిన నామినేషన్ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పరిశీలించారు. నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చే ప్రతి ఒక్కరు ఎన్నికల కోడ్ అనుకూలంగా వ్యవహరించాలని నామినేషన్ల ప్రక్రియలో ప్రతి ఒక్కరికి ఒక్కరు వర్తిస్తుందని ఎన్నికల కొడుకు విరుద్ధంగా ఉచిత వ్యాఖ్యలు చేయరాదని, నామినేషన్ కార్యాలయానికి వంద అడుగుల దూరంలో నుండి ప్రవర్తన నియమాలు వర్తిస్తుందని కలెక్టర్ సత్యప్రసాద్ తెలిపారు. నామినేషన్లోకి వచ్చే ఎవరైనా నియమా వాళ్ళని అనుసరించి నడుచుకోవాలని కలెక్టర్ తెలిపారు.

## సహచర నాయకుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణ సీనియర్ నాయకులు, ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సహచరుడు చందా పృథ్వీ, ఎం వి ఐ రామారావు తల్లి అనారోగ్యం తో మరణించగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గురువారం వారిని పరామర్శించారు. వారి కుటుంబ సభ్యులను హైదరాబాద్లో కలిసి పరామర్శించి సహచరునికి ప్రగాఢ సానుభూతి తెలిపారు ఎమ్మెల్యే.

## వైకుంఠధామానికి స్థలం కేటాయింపు

**సూర్య పెగడపల్లి**



మండలంలోని వెంగలాయపేట గ్రామంలో వైకుంఠధామం నిర్మాణ స్థలం కోసం రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్, డివిజనల్ అధికారి జగిత్యాల మధుసూదన్ ఆదేశాల మేరకు గురువారం పెగడపల్లి గ్రామ శివారులో గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 47లో విస్తీ ర్ణం 0.20 ఎకరాల భూమి కేటాయించినట్లు తహసిల్దార్ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. సర్వేయర్తో హద్దులు నిర్ణయించి భూమి కేటాయింపు చేస్తామన్నారు. తహసిల్దార్ వెంట ఆర్ఐ జమున, నాయకులు కడారి తిరుపతి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్ల పట్టివేత

**సూర్య ధర్మపురి**



అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్టు ధర్మపురి ఎస్సై మహేష్ తెలిపారు. బుధవారం అర్ధరాత్రి అందాజా రెండు గంటల సమయంలో మండలంలోని మగ్గిడి, ఆరెపల్లి గ్రామాల నుండి గోదావరిలోని ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ఆరు టిప్పర్లను ధర్మపురి మండల తహసిల్దార్ ఏ. శ్రీనివాస్ వారి సిబ్బందితో పట్టుకొన్నారని తెలిపారు. అట్టి టిప్పర్లను సేఫ్ కస్టడీ నిమిత్తము ధర్మపురి పోలీస్ స్టేషన్ కు తరలించగా ధర్మపురి తహసీల్దార్ ఆదేశాల మేరకు వారిపై కేసు నమోదు చేసి తగిన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి. మహేష్ తెలిపారు.

## మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 48 నామినేషన్లు దాఖలు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల జిల్లాలో మొదటి విడత 122 గ్రామ పంచాయతీ ఎన్నికలకు నవంబర్ 27 తేది నాటి వరకు సర్పంచ్ స్థానాలకు 48, వార్డు మెంబర్ స్థానాలకు 33 నామినేషనేలు వచ్చినట్లు జిల్లా కలెక్టర్ జిల్లా ఎన్నికల అధి కారి బి. సత్యప్రసాద్ తెలిపారు.సర్పంచ్ స్థానాలకు భీమారం:10, కథలాపూర్:13, మల్లాపూర్:6, కోరుట్ల:6, మెట్పెల్లి:8,ఇబ్రహీంపట్నం:5, వార్డు మెంబర్ స్థానాలకు భీమారం:11, కథలాపూర్:9, మల్లాపూర్:1,కోరుట్ల:5, మెట్పెల్లి:5, ఇబ్రహీంపట్నం:2 నామినేషన్లు దాఖలయ్యాయి.

# నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలి

## - నిబంధనల ప్రకారం నామినేషన్ల స్వీకరణ
## - కమాన్ పూర్, రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

**సూర్య, సెంటినరీ కాలనీ**

నాణ్యమైన ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష కమాన్ పూర్,రామగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. కమాన్ పూర్ మండలం ఎంపీడీవో కార్యాలయం, జడ్పిహెచ్ఎస్, ఐ.ఈ.ఆర్.సి సెంటర్ , గుండారం గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, రామగిరి మండలం కలవచర్ల గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రం, పన్నూరు గ్రామంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం, ఎం.పీ.పీ.ఎస్. పన్నూరు పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసి అదే రోజు రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్



ఆదేశించారు. ధాన్యం నాణ్యతను రెగ్యులర్ గా చెక్ చేయాలని అన్నారు. కలవచర్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిధిలో ధాన్యం కొనుగోలు 10 రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. కమాన్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఐ.ఈ. ఆర్.సి సెంటర్ లో అవసరమైన ఫర్నిచర్ ప్రతిపాదన సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ స్వీకరణ సమయంలో ఏదైనా డాక్యుమెంట్లు సబ్మిట్ చేయని పక్షంలో ఆ వివరాలతో కూడిన రసీదు అందించాలని, ఎప్పటి వరకు డాక్యుమెంట్లు సబ్మిట్ చేయాలో గడువు రసీదులో పొందుపర్చాలని కలెక్టర్ తెలిపారు. పన్నూరు గ్రామంలోని నామినేషన్ సెంటర్ పరిశీలించిన కలెక్టర్ ప్రతి నామినేషన్ టి-పోల్‌లో నమోదు చేయాలని అన్నారు. నామినేషన్ స్వీకరణ సమయంలో గ్రామం లోని ఓటర్ జాబితాలో పేరు ఉందో లేదో క్రాస్ చెక్ చేసుకోవాలని, అనంతరం ఎం.పీ.పీ.ఎస్ పన్నూరు స్కూల్‌ను ఆకస్మికంగా పరిశీలించి విద్యార్థుల యొక్క హాజరు వివరాలు మరియు స్టాఫ్ వివరాలు తదితర విషయాలపై ఆరా తీశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగిరి ఎంపీడీవో శైలజ రాణి, తహసిల్దార్ సుమన్,కమాన్ పూర్ ఎంపీఓ సౌమ్య, ఏపిఎం పద్మ,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో ఎన్నికల సందడి...

## - మొదలైన నామినేషన్ల పర్వం
## - తొలి రోజు 31 సర్పంచ్,14 వార్డు సభ్యుల నామినేషన్‌ల దాఖలు

**సూర్య కాల్వశ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలంలో అన్ని గ్రామ పంచాయతీల్లో ఎన్నికల సందడి మొదలైంది. స్థానిక ఎన్నికల ప్రక్రియలో భాగంగా గ్రామాల్లో నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతున్న నేపథ్యంలో ఎన్నికల వేడి మొదలైంది. ఆయా గ్రామపంచాయతీలో ఆశావాహులుగా ఉన్న సర్పంచ్ అభ్యర్థులు, వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్లను వేసేందుకు సిద్ధమవుతున్నారు. 24 గ్రామాలకు 24 సర్పంచ్ లు,226 వార్డు పదవులకు నామినేషన్లు ప్రారంభమయ్యాయి. 27 గురువారం నుంచి ప్రారంభమైన నామినేషన్ ప్రక్రియ 29 వరకు కొనసాగనున్నాయి. కాల్వ శ్రీరాంపూర్ సర్పంచిగా జూకంటి శిరీష మొదటి నామినేషన్ దాఖలు చేశారు. గంగారం సర్పంచ్ గా బాలే వసంత, మొట్లపల్లిలో తులా మనోహర్ రావులు మొదటి నామినేషన్ దాఖలు చేశారు. కాల్వశ్రీరాంపూర్ నామినేషన్ కేంద్రాన్ని ఆర్డీవో గంగయ్య, డి ఎల్ పి ఓ దేవకిదేవి,సీఐ సుబ్బారెడ్డి, ఎంపీడీఓ రామ్మోహన్ చారి,తహసీల్దార్ జగదీశ్వర్ రావు నామినేషన్ కేంద్రాలను పరిశీలించి పలు సూచనలు చేశారు. పోలీసులు నామినేషన్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి, నామినేషన్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీలు సంఘటన జరగకుండా ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. మండలంలోని ఏడు నామినేషన్ క్లస్టర్ కేంద్రాలలో కలిపి తొలి రోజు



నామినేషన్ ల ప్రక్రియలో భాగంగా 31 సర్పంచ్ అభ్యర్థులు, 14 వార్డు సభ్యుల అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు.

**- మండలంలో ఏడు నామినేషన్ క్లస్టర్ కేంద్రాల ఏర్పాటు**

మండలంలో 24 గ్రామపంచాయతీలకు గాను 7 నామినేషన్ క్లస్టర్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో 1) శ్రీరాంపూర్ క్లస్టర్ కేంద్రంలో శ్రీరాంపూర్, ఇప్పలపల్లి, గంగారం గ్రామాలు, 2)పెగడపల్లి క్లస్టర్ కేంద్రంలో పెగడపల్లి, ఆశన్న పల్లి, మడిపల్లి కాలనీ, అంకంపల్లి, మడిపల్లి గ్రామాలు,3) మంగపేట్ క్లస్టర్ కేంద్రంలో మంగపేట్, వెన్నంపల్లి, కునారం, జాఫర్ ఖాన్ పెట్ గ్రామాలు, 4)పెద్ద రాతుపల్లి క్లస్టర్ కేంద్రంలో పెద్దరాతుపల్లి, చిన్నరాతుపల్లి, ఎదులాపూర్ గ్రామాలు,5) మల్యాల క్లస్టర్ కేంద్రంలో తారుపల్లి, మల్యాల, 6)పందిళ్ళ క్లస్టర్ కేంద్రంలో పందిళ్ళ, ఆరేపల్లి, పెద్దంపేట్, లక్ష్మిపూర్,7) కిష్టంపేట్ క్లస్టర్ కేంద్రంలో క్రిష్టంపేట్, మీర్జంపేట్, మోట్లపల్లి గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ స్వీకరణ ఉదయము 10 నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు. ఈనెల 27 నుండి 29 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఈనెల 30న నామినేషన్ల పరిశీలన ఉదయము 10 నుండి 5 వరకు ఉంటుందని, డిసెంబర్ 1న అభ్యంతరాలపై సాయంత్రం ఐదు వరకు అప్పీలు చేసుకోవచ్చని, డిసెంబర్ 2న సాయంత్రం ఐదు వరకు డిస్పోజెన్ ఉంటుందని, డిసెంబర్ 3న ఉదయము 10 నుండి 3 గంటల వరకు నామినేషన్ ఉపసంహరణ చేసుకోవచ్చని, ఇదే రోజు సాయంత్రం 3 నుండి 5 గంటల వరకు అభ్యర్థుల గుర్తుల కేటాయింపులు ఉంటాయని అధికారులు తెలిపారు. అదేవిధంగా డిసెంబరు 11న ఉదయం ఏడు నుండి ఒకటి వరకు పోలింగ్ ఉంటుందని, మధ్యాహ్నాము రెండు నుండి ఓట్ల లెక్కింపు జరిపి సర్పంచ్, ఉప సర్పంచుల నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని అధికారులు వివరించారు.



## ఐక్యతయాత్రలో పెద్దపల్లి బిజెవైఎం నేత అఖిల్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

భారత మొదటి ఉపప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా కేంద్రప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ఐక్యతయాత్రలో పెద్దపల్లికి చెందిన బిజెవైఎం నేత రామగిరి అఖిల్ కు అవకాశం దక్కింది. దేశం నలుమూలల నుంచి ఎంపిక చేసిన యువ ప్రతినిధులతో నవంబర్ 23నుంచి 30వరకు యూనిటీ ఆఫ్ మార్చ్ కార్యక్రమాన్ని చేపట్టింది. ఈ సందర్భంగా రామగిరి అఖిల్ మాట్లాడుతూ, స్వాతంత్రానంతరం 562 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేసిన ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్



పటేల్ హైదరాబాద్ సంస్థానం నుండి ముస్లీం రజాకర్ల మెడలువంచి తెలంగాణ ప్రజలకు విమోచన కల్పించారని గుర్తు చేశారు. ఈ ఐక్యతయాత్ర గుజరాతులోని స్టాచ్యూ ఆఫ్ యూనిటీ వద్ద 30న ముగుస్తుందని, ముగింపు వేడుకల్లో ప్రధాని నరేంద్రమోదీ పాల్గొంటారని తెలిఅరు. కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఐక్యతయాత్రకు తన ఎంపికకు సహకరించిన జిల్లా అధ్యక్షులు కర్ర సంజీవరెడ్డి, బెజ్జంకి దిలీప్ కుమార్, శివంగారి సతీష్ తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మంచు కురిసే వేళలో...



చలికాలం(శీతాకాలం) ప్రారంభం అయింది. తెల్లవారుజామున ఎక్కడ చూసినా మంచు కురుస్తుంది. గురువారం తెల్లవారుజామున సెంటినరీ కాలనీ రాంనగర్, రత్నాపూర్, కల్వచర్ల, పన్నూరు తదితర గ్రామాల్లో మంచుతో రోడ్లు అన్ని మూసుకుపోయాయి. ఈ చిత్రాలను "సూర్య" క్లిక్ మనిపించింది.

**పివీరావు**
**సూర్య, సెంటినరీ కాలనీ**

## ముత్తారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్

**సూర్య ముత్తారం**




ముత్తారం పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన గోదావరిఖని ఏసిపి మడత రమేష్. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ ముత్తారం పోలీస్ స్టేషన్‌ను గురువారం రోజున గోదావరిఖని ఏసీపీ మడత రమేష్ తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా ముందుగా స్టేషన్ రికార్డ్స్ పరిశీలించారు. కే.డి, డీ,సి సస్పెక్ట్ షీట్ లు పరిశీలించారు. స్థానిక సంస్థల ఎలక్షన్ చర్యల గురించి తెలుసుకున్నారు. స్టేషన్ వెర్టికల్స్, ఎఫ్ఐఆర్, ఇండెక్స్ మొదలైన రికార్డ్స్ తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ చూసుకోవాలని సూచించారు. నిరంతం పోలీసులు పెట్రోలింగ్ నిర్వహించాలని స్టేషన్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ బి.రాజు పాల్గొన్నారు.

## కాపర్ వైర్ దొంగల అరెస్ట్

**సూర్య ధర్మారం**




మండలంలోని మేడారం పంప హౌజ్ టెన్నల్ లో గత ఐదు రోజుల క్రితం 820 మీటర్ల కాపర్ వైర్ చోరికి గురైనది. బుధవారం సాయంత్రం ధర్మారం ఎస్ఐ ప్రవీణ్ కుమార్ అద్వర్యంలో పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా పెంచికల్ పేట గ్రామాలనికి చెందిన కమ్మటి వెంకటేష్. గోదావరిఖని ఏరియాకు చెందిన రెవిల్లి కొమురయ్య. బేగంపేట గ్రామానికి చెందిన బావండ్ల శ్రీకాంత్‌లను అనుమానం వచ్చి వారిని అదుపులోకి తీసుకుని విచారించగా మేడారం టెన్నల్ లో కాపర్ వైర్ దొంగిలించింది మేమే అని ఒప్పుకున్నారు. వీరిపై కేసు నమోదు చేసి నందిమేడారం కోర్టులో హాజరు పరుచి రిమాండుకు పంపినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## అనారోగ్యంతో అటెండర్ మృతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నవాబ్‌పేట గ్రామానికి చెందిన గోదావరిఖని ప్రభుత్వ పాఠశాలలో అటెండర్ కట్ట సంజీవ్ (55) గురువారం అనారోగ్యం కారణంగా మృతి చెందారు. గుండె సంబంధిత సమస్యలు రావడంతో ఇటీవల ఆయన ఆరోగ్యం క్షీణించింది. దీంతో కుటుంబ సభ్యులు వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుదిశ్వాస విడిచారు. సంజీవ్‌కు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు విషాదంలో మునిగిపోయారు.

# హుజురాబాద్ నుండి జమ్మికుంటకు తరలిన స్టేడియం

## - ఆందోళనలో ప్రజలు, క్రీడాకారులు

**సూర్య, హుజురాబాద్**

కేంద్ర ప్రభుత్వ నిధులతో హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్మించ తలపెట్టిన మినీ స్టేడియం హుజురాబాద్ నుండి జమ్మికుంటకు తరలిపోయిందన్న వార్తతో హుజురాబాద్ ప్రజలు, క్రీడాకారులు ఆందోళన చెందుతున్నారు. క్రీడాకారుల కర్మాగారంగా పేరు పొందిన హుజురాబాద్ లోని కొంత మంది క్రీడాకారులు, బిజెపి నాయకుల కోరిక మేరకు కరీంనగర్ ఎంపి కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ తన నిధుల నుండి హుజురాబాద్ నియోజకవర్గ కేంద్రమైన హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 10 కోట్ల వ్యయంతో మినీ స్టేడియం నిర్మించడానికి సంకల్పించారు. దీనికి సంబంధించిన పనులు చూడాలని హుజురాబాద్ బిజెపి నాయకులకు బండి సంజయ్ సూచించగా వారు జూనియర్ కళాశాల మైదానాన్ని పరిశీలించి మున్సిపల్ కమిషనర్ ను సైతం కలిశారు. జిల్లా కలెక్టర్ నుండి మున్సిపల్ కమిషనర్కు స్టేడియంపై ప్రతిపాదనలు పంపించాలని ఉత్తర్వులు వచ్చాయి. దాంతో హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్, ఇతర అధికారులు మినీ స్టేడియం కోసం కళాశాల మైదానాన్ని సందర్శించి నిర్మాణం కోసం డిపిఆర్ను సిద్ధం చేసి పంపించారు. డిపిఆర్ సిద్ధమైన తర్వాత అతి త్వరలోనే హుజురాబాద్లో మినీ స్టేడియం నిర్మాణ పనులు ప్రారంభించడం జరుగుతుందని బిజెపి నాయకులు అంతర్గతంగా ప్రకటించారు. దీంతో హుజురాబాద్ ప్రాంత క్రీడాకారుల సంతోషానికి అవధులు లేకుండా పోయింది. హుజురాబాద్ లో హాకీ, కబడ్డీ, ఖోఖో, పుట్ బాల్, వాలీబాల్, క్రికెట్ క్రీడాకారులకు కొదవలేదు.



హైస్కూల్ మైదానంలో 10 కోట్లతో స్టేడియం పనులు నిర్మించాలని 2023లో అప్పటి ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి శంకుస్థాపన చేయగా, స్టేడియం నిర్మాణ పనులలో భాగంగా రెండు భవనాలను, కొన్ని పిల్లర్లను కాంట్రాక్టర్ నిర్మించారు. తర్వాత ఏమైందో ఏమో పనులు ఆగిపోయాయి. తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ప్రణవ్ బాబు హైస్కూల్ మైదానంలో 10 లక్షల రూపాయల వ్యయంతో వాకింగ్ ట్రాక్, గేటు నిర్మాణం కోసం పనులు ప్రారంభించారు. పనులు కొంత జరిగిన తర్వాత ఆ పనులు ఆగిపోయాయి. ఇదే సమయంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ తన నిధుల నుండి 10 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించబోయే మిని స్టేడియం పనులు ప్రారంభమవుతాయని బిజెపి నాయకులు చెప్పగా క్రీడాకారులు ప్రజలు ఆశగా ఎదురు చూశారు. ఇదిలా ఉండగా హుజురాబాద్ లో నిర్మించబోయే మినీ స్టేడియం జమ్మికుంటకు తరలిపోయిందని తెలిసి ఈ ప్రాంత ప్రజలు ఆశ్చర్యానికి గురయ్యారు. నియోజకవర్గానికి కేంద్రమైన హుజురాబాద్ లో నిర్మించే మినీ స్టేడియం జమ్మికుంటకు తరలి వెళ్లడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. గత 40 సంవత్సరాలుగా హుజురాబాద్లో అనేక జాతీయ స్థాయి క్రీడా పోటీలు జరిగేవి. అలాంటి ప్రదేశాన్ని కాదని జమ్మికుంటకు దానిని బదిలీ చేయడం ఏమిటని క్రీడాకారులు ప్రశ్నిస్తున్నారు. హుజురాబాద్ లో నిర్మించ తలపెట్టిన స్టేడియం ఇతర ప్రాంతాలకు తరలి వెళితే అడ్డుకునే శక్తి ఈ ప్రాంత నాయకులకు లేదా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పార్టీలకతీతంగా హుజురాబాద్ ప్రాంత బిజెపి, కాంగ్రెస్, బిఆర్ఎస్, ప్రజా సంఘాల నాయకులు అఖిల పక్షంగా ఏర్పడి క్రీడాకారుల కోసం స్టేడియంలో తిరిగి హుజురాబాద్లో నిర్మించేలా కేంద్ర మంత్రి బండి సంజయ్పై ఒత్తిడి తేవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. జమ్మికుంట అభివృద్ధి చెందవద్దని ఎవరు అనుకోరని, కానీ ఇక్కడికి వచ్చిన దానిని తరలించడం చూస్తే ఇక్కడి నాయకులకు అభివృద్ధిపై పట్టింపు లేదా అన్న భావన ప్రజల్లో కలుగుతుందని పలువురు అనుకుంటున్నారు. ఇప్పటికైనా హుజురాబాద్ ప్రాంత అన్ని పార్టీల నాయకులు రాజకీయాలకతీతంగా హుజురాబాద్కు మినీ స్టేడియాన్ని తీసుకొని రావడానికి నడుము కట్టాలని ప్రజలు కోరుతున్నారు.

**- నాయకులు స్పందించాలి...**

**వేల్పుల ప్రభాకర్**



క్రీడలకు నిలయమైన హుజురాబాద్ నుండి జమ్మికుంటకు తరలి వెళ్లిన స్టేడియం తిరిగి హుజురాబాద్లో నిర్మించే విధంగా ఇక్కడి అన్ని పార్టీల నాయకులు స్పందించాలని ప్రజాసంఘాల నాయకులు వేల్పుల ప్రభాకర్ అన్నారు.

## ఇన్సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపుపై పార్లమెంట్లో తీర్మానం చేయాలి

**- టీ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాద్రీ**

**సూర్య కరీంనగర్**



టెట్ సమస్యతో ఇన్సర్వీస్ ప్రభుత్వ ఉపాధ్యాయులు తీవ్ర ఆందోళనలో ఉన్న నేపథ్యంలో, వారికి టెట్ మినహాయింపు ఇచ్చేలా పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక తీర్మానం చేయాలని టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు ఎం.ఏ. ఖాద్రీ విజ్ఞప్తి చేశారు.సుప్రీంకోర్టు టెట్ తప్పనిసరి నిర్ణయాన్ని పునరాలోచించాలంటూ రాష్ట్ర ప్రభుత్వం, ఉద్యోగ సంఘాలు అప్పీల్ చేసినట్టు పేర్కొన్నారు. టెట్ కారణంగా ఉపాధ్యాయులు మానసికంగా బాధపడుతున్నారని, కొందరు ఆత్మహత్యలకు పాల్పడటం విచారకరమని చెప్పారు. టెట్ అమలు ముందు సర్వీస్లో చేరిన వారందరికీ పూర్తి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రతి రోజూ ఉపాధ్యాయులు టెట్ విషయంలో గందరగోళంలో ఉన్నందున ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని ఖాద్రీ కోరారు.

## వక్ఫ్ బోర్డులో డిసెంబర్ 5లోగా నమోదు చేసుకోవాలి

**సూర్య, హుజురాబాద్**



ముస్లింలకు చెందిన మస్జిద్, ఈద్గా, ఖబ్రస్తాన్, దర్గా, మదర్స ఆశుఖానాలకు సంబంధించిన ఆస్తులను డిసెంబర్ 5 తేదీలోగా వక్ఫ్ బోర్డులో నమోదు చేసుకోవాలని హుజురాబాద్ జామే మస్జిద్ ఈద్గా ఖబ్రస్తాన్ మేనేజ్మెంట్ కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ కోరారు. గురువారం హుజురాబాద్లో ఆయన మాట్లాడుతూ ముస్లింలకు చెందిన ఆస్తులను నమోదు చేసుకోవడానికి సుప్రీంకోర్టు సమయం ఇచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మజ్జిద్ కమిటీ అధ్యక్షులు సయ్యద్ అబ్దుల్ అజీజ్, మొహమ్మద్ చాంద్, మహమ్మద్ చాంద్ పాషా, న్యామతుల్లా ఖాన్, నవాబ్, మహమ్మద్ ఆబిద్, మహమ్మద్ ఖాదర్, సయ్యద్, అబ్దుల్ సలీం, మహమ్మద్ భాష మియా తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఎంపికైన పారమిత హెరిటేజ్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్**



ఈ నెల 28,29వ తేదీలలో తెలంగాణ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా లోని మోయినాబాద్ లో జరగనున్న తెలంగాణ రాష్ట్ర స్థాయి బాలబాలికల టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 5 గురు విద్యార్థులు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు.ఈ పోటీల అండర్-13(బాలుర) విభాగంలో 6 వ తరగతికి చెందిన సి.హెచ్.అన్విక్ష్, అండర్-15 బాలికల విభాగంలో 7 వ తరగతికి చెందిన వై. క్రీనా, అండర్-15 బాలుర విభాగంలో 9 వ తరగతికి చెందిన బి. సుక్రీత్, యం. రిశబ్, అండర్-17 బాలుర విభాగంలో 10వ తరగతికి చెందిన పి.శశిధృవ్ ఎంపికైనట్లు తెలిపారు. అదేవిధంగా ఇటీవల కరీంనగర్లో నిర్వహించిన బాల బాలికల ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో అత్యంత ప్రతిభ కనబరిచి విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన, అనుకర్ రావు, రశ్మిత, రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపీకృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రబీంద్ర పాత్రో, రాము, భవానీ,వ్యాయామ ఉపాధ్యాయుడు సరిగొమ్ముల రాజు, సాగర్లు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ను కలిసిన డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



డిప్యూటీ డిఎంహెచ్వోగా పదోన్నతి పొందిన డాక్టర్ ముస్కు జైపాల్ రెడ్డి గురువారం జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ బి సత్య ప్రసాద్ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. కాగా జిల్లా మాతా శిశు సంరక్షణ అధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్న జైపాల్ రెడ్డికి పదోన్నతి రావడం అది మన జిల్లాలోనే కావడం శుభ పరిణామమని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్, డాక్టర్ జైపాల్ రెడ్డి, డిపీవో రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## అవినీతిపరుల ఆరోపణలు పట్టించుకోవద్దు

**- కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు అంజన్ కుమార్**

**సూర్య కరీంనగర్**



బిఆర్ఎస్ నేత చల్లా హరిశంకర్, బిజెపి నేత మాజీ మేయర్ వై. సునీల్ రావు కాంగ్రెస్ ప్రభుత్వంపై చేస్తున్న ఆరోపణలు నిరాధారమని, అవినీతిపరుల మాటలను ప్రజలు నమ్మరని కరీంనగర్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైద్యుల అంజన్ కుమార్ అన్నారు.తన నివాసంలో మీడియాతో మాట్లాడిన ఆయనుగత బిఆర్ఎస్ పాలనలో మున్సిపల్ కార్పొరేషన్ కోట్లాది అప్పుల్లో కూరుకుపోయిందని, టెండర్లతో ప్రారంభించిన పనులు పూర్తికాక మధ్యలోనే వదిలివేయడం వల్ల పరిస్థితి దిగజారిందని చెప్పారు. ఇప్పుడు ఆ అప్పులను తీర్చుతూ ప్రజలపై భారం పడకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుంటే, విమర్శలు చేయడం బిఆర్ఎస్కు అలవాటేనని అన్నారు.మంచినీటి సరఫరా విషయంలో బిఆర్ఎస్ చేస్తున్న విమర్శలు అసత్యమని, లో-లెవెల్ జోన్లో రోజూ, హై-లెవెల్ జోన్లో సమయానుసారం నీరు అందుతున్నదని వివరించారు. ఎల్ఈడీ లైట్ల టెండర్ల విషయమై గత పాలకులు ఎలాంటి అగ్రిమెంట్లు చేయకుండా వెళ్లిపోయారని, ఇప్పుడు కొత్త లైట్లు అమర్చే ప్రక్రియ కొనసాగుతుందన్నారు.బిఆర్ఎస్ పాలనలో రోడ్ల పేరిట భారీ అవినీతి జరిగిందని,ఫేక్ ఎంబీ బుక్కు మాయం చేసి ప్రజాధనాన్ని దోచుకున్నారని ఆరోపించారు. ఇలాంటి అవినీతిపరుల ఆరోపణలను కాంగ్రెస్ పార్టీ పట్టించుకోదని హెచ్చరించారు.బిజెపి నేత సునీల్ రావు ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నాలు సిగ్గుచేటని అంజన్ కుమార్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించేందుకు మేము సిద్ధంగా ఉన్నామని, కేంద్ర బిజెపి పథకాలపై చర్చించేందుకు బిజెపి సిద్ధమా అని సవాలు విసిరారు.

## విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేసిన మధుర అమ్మ మెమోరియల్ ట్రస్ట్

**సూర్య రామడుగు**

హుజురాబాద్కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియల్ ట్రస్ట్ సంస్థ రామడుగు మండలంలోని 7 జిల్లా పరిషత్ హైస్కూల్స్ కస్తూరి బాలికల విద్యాలయం మోడల్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 225 మంది విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్ మండల విద్యాధికారి జిపి వి రంగనాథ్ శర్మ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఏ మనోజ్ కుమార్ ప్రధానోపాధ్యాయుల చేతుల మీదుగా విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి రంగనాథ శర్మ మాట్లాడుతూ విద్యార్థులు ఒక ప్రణాళికను ఏర్పరచుకొని క్రమశిక్షణతో ముందుకెళ్లాలని ఏర్పరచుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. భవిష్యత్తులో మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు.మధురమ్మ ట్రస్ట్ సంస్థ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందించినందుకు అభినందనలు తెలిపారు. ట్రస్ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ప్రభుత్వ సెక్టార్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు గణితము సైన్సులలో టాలెంట్ టెస్టులు నిర్వహించి బహుమతులు అందించడమపదవ తరగతిలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు మెరిట్ అవార్డ్స్ ఇవ్వడం పరీక్ష ప్యాడ్లు అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ విద్యా సంవత్సరము 10,000 పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేయడం లక్ష్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల విద్యా ధికారి రంగనాథ శర్మ అధ్యాపకుల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు రిటైర్డ్ వెల్ఫేర్ ఆఫీసర్ డి సురేష్ బాబువిద్యార్థులు పాల్గొన్నారు.



## మండలంలో సర్పంచు పదవికి 13 నామినేషన్లు

**సూర్య - కథలాపూర్**

మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచు పదవికి గురువారం 13 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసినట్టు ఎంపిడివో శంకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలకు కేటాయించిన రీసివింగ్ కేంద్రాలలో అంబారిపేట, కలిగోట,తాండ్రియాల, కథలాపూర్, పోశానిపేట, తక్కల్లపల్లి గ్రామాల్లో సర్పంచి పదవికి ఒక్కోటి చొప్పున, దూలూరు,



దుంపేట గ్రామాల్లో ముగ్గురు చొప్పున సర్పంచి పదవికి నామినేషన్ దాఖలు చేసినట్టు చెప్పారు. నామినేషన్ దాఖలు చేసే కేంద్రాలను ఆర్డీఓ జీవకర్ పర్యవేక్షించారు.

# చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు

## - స్థానిక ఎన్నికల భద్రత ఏర్పాట్లు పరిశీలించిన కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం

**సూర్య, గంగాధర**



స్థానిక సంస్థల ఎన్నికలలో చట్ట విరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం అన్నారు విదుతా స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో గంగాధర మండల కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన రైతు వేదికను, కురిక్యాల ప్రభుత్వ పాఠశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. మండలంలోని పోలింగ్ కేంద్రాలు, సున్నిత ప్రాంతాల పరిస్థితులపై స్థానిక పోలీసు అధికారులతో సీపీ సమీక్ష నిర్వహించారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్న నేపథ్యంలో ఎవరూ చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడకూడదని హెచ్చరించారు. ప్రజల భద్రత కోసం పోలీసులు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉన్నారని అన్నారు. పోలింగ్ రోజున అదనపు బలగాలు మోహరించనున్నట్లు తెలిపారు.స్థానిక ప్రజలు కూడా సీపీని కలిసి మండలంలోని సమస్యలను వివరించారు. వాటిని పరిశీలించి శీఘ్ర చర్యలకు అధికారులు కట్టుబడి ఉన్నారని ఆయన భరోసా ఇచ్చారు. సందర్భన కార్యక్రమంలో స్థానిక ఎస్సై వంశీ కృష్ణ, సీఐ, వివిధ మండలాల ఎస్ఐలు, పోలీసులు,ఎంపిడిఓ రాము ఏం.ఈ.ఓ ప్రభాకర్ రావు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ ఇ-టెక్నోలో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన

## - నవంబర్ 29, 30 & డిసెంబర్ 1 తేదీల్లో నిర్వహణ

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో నవంబర్ 29, 30, డిసెంబర్ 1 తేదీల్లో జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శన జరుగనుందని జిల్లా విద్యాధికారి శ్రీరాం మొదయ్య వెల్లడించారు. ఈ సందర్భంగా అల్ఫోర్స్ అధినేత డా. వి. నరేందర్ రెడ్డి, జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, ఇతరులతో కలిసి ప్రదర్శన సన్నాహక సమావేశంలో పాల్గొన్నారు.కరీంనగర్ జిల్లా సృజనాత్మకత కు మారుపేరని, ప్రతి సంవత్సరం జిల్లా విద్యార్థులు జపాన్లో జరిగే కార్యక్రమాలకు ఎంపికవుతున్నారని వారు తెలిపారు. ఈ ఏడాది జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మార్గదర్శకత్వంలో బాల వైజ్ఞానిక ప్రదర్శన 2025-26, అలాగే ఇన్స్పైర్ అవార్డ్స్ 2024-25 ప్రదర్శనలను అల్ఫోర్స్ పాఠశాలలో నిర్వహించనున్నారు. ప్రదర్శనకు 717 నమూనాలు నమోదు కాగా వీటిలో 7 జూనియర్, 7 సీనియర్ నమూనాలను రాష్ట్ర స్థాయికి ఎంపిక చేస్తారు. ఇన్స్పైర్ అవార్డులకు 126 నమూనాలు నమోదు కాగా 13 నమూనాలు రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయనున్నారు. పాఠశాలల యాజమాన్యాలు, ఉపాధ్యాయులు సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అధికారులు కోరారు. ప్రదర్శనలో విద్యార్థులకు అల్ఫోర్స్ సంస్థ తరపున మధ్యాహ్న భోజన వసతి కల్పించనున్నట్లు డా. నరేందర్ రెడ్డి తెలిపారు.ప్రధాన థీమ్: అభివృద్ధి చెందిన & స్వయం సమృద్ధి భారతదేశం,సబ్ థీమ్స్: సుస్థిర వ్యవసాయం, వ్యర్థ నిర్వహణ, హరిత శక్తి, అభివృద్ధి సాంకేతికత, గణిత నమూనాలు, ఆరోగ్యం-పరిశుభ్రత, నీటి సంరక్షణ.ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చైర్పర్సన్గా, జిల్లా విద్యాధికారి కన్వీనర్గా, జిల్లా సైన్స్ అధికారి కో-కన్వీనర్గా వ్యవహరిస్తారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి కట్ట ఆనందం, డిసీఇబీ కార్యదర్శి భగవంతరావు, అటల్ టింకరింగ్ ల్యాబ్స్ కో ఆర్డినేటర్ అనంత చార్య, జిల్లా ప్రణాళిక సమన్వయకర్త మిల్కూరి శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శిశు గృహ, బాలసదనం నుండి పిల్లల దత్తత

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ శిశు గృహలో పెరుగుతున్న నాలుగు నెలల వయసున్న ఆడ శిశువును హుస్నాబాద్ కు చెందిన పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకున్నారు.బాలసదనంలో ఆశ్రయం పొందుతున్న 13 సంవత్సరాల బాలికను తమిళనాడుకు చెందిన పిల్లలు లేని దంపతులు దత్తత తీసుకున్నారు. మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి చేతుల మీదుగా దంపతులకు పిల్లలను దత్తత ఇచ్చారు. జిల్లా యువజన క్రీడా శాఖ కార్యాలయంలో జరిగిన ఈ దత్తత కార్యక్రమం సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు లేని దంపతులు చట్టబద్ధమైన దత్తత తీసుకోవాలని అన్నారు. అనాథ శిశువుల దత్తత, రక్త సంబంధీకుల నుండి దత్తత తీసుకోవాలనుకునే వారు కరీంనగర్ జిల్లా పరిషత్ కార్యాలయంలోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, డిసిపిఒ పర్విన్, ప్రొటెక్షన్ ఆఫీసర్ తిరుపతి, శిశు గృహ మేనేజర్ తేజస్వి, సాదినేని రమేష్ పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్లో పాల్గొనండి

**- ఎంఈఓ శ్రీనివాస్**

**సూర్య, హుజురాబాద్**



ఈనెల 29 నుండి డిసెంబర్ ఒకటి వరకు కరీంనగర్లో జరిగే జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్లో ప్రదర్శన ఇవ్వడానికి పాఠశాలలు తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని హుజురాబాద్ ఎంఈవో బి. శ్రీనివాస్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ప్రదర్శనలో పాల్గొనే పాఠశాలలు నవంబర్ 29న ఉదయం 9 గంటలకు రావాల్సి ఉంటుందని అన్నారు. సైన్స్ ఫెయిర్లో ప్రదర్శించే ప్రాజెక్టులు వర్కింగ్ మోడల్లో ఉండాలని ఆయన అన్నారు. ఇన్స్పైర్లో సెలెక్ట్ అయిన వారు కూడా ప్రదర్శనలో పాల్గొనాలని, ఒక ఎగ్జిబిట్ కు ఒక విద్యార్థి, ఒక టీచర్ మాత్రమే రావాలని అన్నారు.

## ఇంగ్లీష్ ఒలింపియాడ్లో మెరిసిన మహర్షిత

**- జిల్లా స్థాయికి ఎంపిక**

**సూర్య, శంకరపట్నం**



మండల స్థాయి ఇంగ్లీష్ ఒలింపియాడ్ జూనియర్ విభాగంలో మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని ముత్తునూరు మహర్షిత జిల్లా స్థాయికి ఎంపికై సత్తా చాటింది. గురువారం ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ వెల్లడించారు. 7వ తరగతి చదువుతున్న మహర్షిత, తాడికల్ జెడ్పి హైస్కూల్లో నిర్వహించిన ఒలింపియాడ్ లో ప్రతిభ కనబరచి జిల్లా ఎంపికలో స్థానం సంపాదించింది. మహర్షిత విజయం పట్ల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ రావు దేశ్ముఖ్ ఆమెను అభినందిస్తూ, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లోనూ ప్రతిభను ప్రదర్శించాలని ప్రోత్సహించారు. పాఠశాలకు, గ్రామానికి కీర్తి తీసుకురావాలన్న ఆకాంక్షను ప్రధానోపాధ్యాయురాలు నీరజ హర్షం వ్యక్తం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియను తనిఖీ చేసిన రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్

**సూర్య, రామడుగు**



పల్లెల్లో సర్పంచుల పదవి కోసం గురువారం నుండి నామినేషన్ల పర్వం మొదలైంది. రామడుగు మండల కేంద్రంతో పాటు గోపాల్రావుపేట గ్రామాలలో అధికారులు స్వీకరిస్తున్న సర్పంచి పదవి నామినేషన్ల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ కే చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి ప్రకారం సరైన సర్పంచ్ ఎన్నికల కోసం నిలబడే అభ్యర్థులు ధ్రువపత్రాలు సమర్పిస్తున్న ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డిపిఓ జగదీశ్వర్, డి ఎల్ పి ఓ హరికిషన్, ఎంపీడీవో రాజేశ్వరి ఎంపీఓ శ్రావణ్ కుమార్, ఎన్నికల గ్రామాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## 30న బీసీల ధర్మయుద్ధ భేరి

**సూర్య, కరీంనగర్**



తెలంగాణలో బీసీలను రాజకీయంగా అణగదొక్కేందుకు అగ్రకుల పార్టీలు కుట్రలు చేస్తున్నాయని, రాష్ట్రంలో "రెడ్ల రాజ్యం" నడుస్తోందని బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ విమర్శించారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన గెజిట్ శాస్త్రీయంగా లేదని, ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని ఆరోపించారు. బీసీలకు 42% రిజర్వేషన్ల సాధన కోసం నవంబర్ 30న ఇందిరా పార్క్లో జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో "ధర్మ యుద్ధ భేరి" నిర్వహించనున్నట్లు తెలిపారు. బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఎన్నికలకు వెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వ నమ్మకద్రోహమని అభిశంసించారు. జీవో 46 రద్దు చేయాలని డిమాండ్ చేసిన శ్రీధర్,డిసెంబర్ పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర మంత్రులు, ఎంపీలు బీసీ రిజర్వేషన్లపై మొదటి ప్రాధాన్యతతో మాట్లాడాలని కోరారు. లేనిపక్షంలో డిసెంబర్ 8న జంతర్ మంతర్ మహాధర్నా, 9న పార్లమెంట్ ముట్టడి చేపడతామని హెచ్చరించారు.

## శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో సెమిస్టర్ పరీక్షలు

**సూర్య, కరీంనగర్**

శాతవాహన విశ్వవిద్యాలయం పరిధిలో బీఏ, బీకాం, బీఎస్సీ, బిబిఏ కోర్సుల ఐదో సెమిస్టర్ పరీక్షలు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు సజావుగా జరిగాయి. మొత్తం 2619 మంది పరీక్ష ఫీజు చెల్లించగా, 2497 మంది హాజరయ్యారు. గైర్హాజరు 118, మాల్ప్రాక్టీస్ కేసులు 4 నమోదు అయ్యాయి అని శాతవాహన విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణాధికారి డా. డి. సురేష్కుమార్ వెల్లడించారు. అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి 5 గంటల వరకు జరిగిన మూడో సెమిస్టర్ పరీక్షలకు 10,991 మంది ఫీజు చెల్లించగా, 10,579 మంది హాజరయ్యారు. గైర్హాజరు 410, మాల్ప్రాక్టీస్ కేసులు 2 నమోదయ్యాయి.

## నూతన నియామకం

**సూర్య, కరీంనగర్**



భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం శాతవాహన యూనివర్సిటీ అధ్యక్షుడిగా తిప్పనపల్లి ప్రకాష్ని నియమిస్తూ బిఆర్ఎస్వి శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్ నియామక ఉత్తర్వులు జారీచేయడమైనది.ఈ సందర్భంగా యూనివర్సిటీ అధ్యక్షుడు తిప్పనపల్లి ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారం కొరకై కృషి చేస్తానని అన్నారు నా నియమాకానికి సహకరించినందుకు కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు బోయినపల్లి వినోద్ కుమార్, బిఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్, కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జివి రామకృష్ణారావు, నగర పార్టీ అధ్యక్షులు చల్ల హరి శంకర్, బిఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్స్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, ద్యావ మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్వీ శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్కు కృతజ్ఞతలు తెలిపారు.

## 108 పైలెట్ గులామ్ రిజ్వాన్ కుటుంబానికి జీవీకే ఈఎంఆర్ఐ అండ

**- 3.37 లక్షల ఈడీఐఎల్ మొత్తం, నెలవారీ పింఛన్ అందజేత**

**సూర్య, వీణవంక**



వీణవంక మండల కేంద్రానికి చెందిన గులామ్ రిజ్వాన్ 108, హెర్సే సంస్థలో పైలెట్గా సేవలు అందించారు. గత రెండు సంవత్సరాల క్రితం ఆయన అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించారు. ఆయన మరణం తరువాత 108 జీవీకే ఈఎంఆర్ఐ సంస్థ తక్షణ సహాయంగా అంత్యక్రియలకు కొంత ఆర్థిక సహాయం అందించడంతో పాటు, రిజ్వాన్కు సంబంధించిన ఐదు లక్షల రూపాయల బీమా మొత్తాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించింది. తాజాగా గురువారం సంస్థ కార్యాలయం, హైదరాబాద్ నందు రిజ్వాన్ కుటుంబానికి మరింత అండగా నిలిచింది. తెలంగాణ స్టేట్ హెడ్ బి. సుధాకర్, హెచ్.ఆర్. హెడ్ కిరణ్, కిషోర్ చేతుల మీదుగా గులామ్ రిజ్వాన్కి సంబంధించిన ఈడీఐఎల్ మొత్తం రూ.3,37,254ను ఆయన సతీమణికి అందజేశారు. అంతేకాక సంస్థ వారు గులామ్ రిజ్వాన్ సతీమణికి నెల నెలకు రూ.1,500 చొప్పున పెన్షన్ వచ్చే విధంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా మేనేజర్ జనార్దన్, కరీంనగర్ జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ సయ్యద్ ఇమ్రాన్ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలలో
# తొలి విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

### - సీపీ గౌష్ ఆలం పర్యవేక్షణలో పటిష్ట బందోబస్తు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలో మూడు దశల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా, మొదటి విడత ఎన్నికలకు నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిస్పక్షపాతంగా జరిగేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు.మొదటి విడతలో చొప్పదండి, రామడుగు, గంగాధర, కొత్తపల్లి, కరీంనగర్ రూరల్ (05) మండలాల్లో నామినేషన్ల స్వీకరణ జరుగుతోంది.



దీనికోసం జిల్లావ్యాప్తంగా 33 నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, వాటి వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ పేర్కొన్నారు. సీపీ గౌష్ ఆలం ఈ కేంద్రాల్లో పలు చోట్ల భద్రతా ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.అంతేకాకుండా, పలు గ్రామాల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను స్థానిక పోలీసు అధికారులతో కలిసి సీపీ గురువారంనాడు సందర్శించారు. ఎన్నికలు సజావుగా సాగేలా ఈ కేంద్రాల వద్ద పోలింగ్ రోజు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు ఆయన స్పష్టం చేశారు.ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున శాంతిభద్రతల పరిరక్షణకు చర్యలు చేపడుతున్నట్లు సీపీ తెలిపారు. ఇందులో భాగంగా, గతంలో నేర చరిత్ర ఉన్న ఎన్నికల నేరస్థులను బైండోవర్ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ప్రశాంత



వాతావరణంలో, నిస్పక్షపాతంగా ఎన్నికలు సజావుగా సాగేందుకు అవసరమైన అన్నీ చర్యలు చేపడతామని, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో రూరల్ ఏసీపీ విజయకుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, ఎస్సైలు రామడుగు (రాజు ), గంగాధర (వంశీకృష్ణ), చొప్పదండి (నరేష్ రెడ్డి ) తో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్సాహంగా దివ్యాంగుల ఆటల పోటీలు

### - పోటీలను ప్రారంభించిన కలెక్టర్

**సూర్య కరీంనగర్**

మహిళలు, పిల్లలు, వికలాంగులు వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల జిల్లా స్థాయి ఆటల పోటీలు కరీంనగర్ లోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ స్టేడియంలో ఘనంగా జరిగాయి.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఈ కార్యక్రమానికి హాజరై పలు ఆటల పోటీలను ప్రారంభించారు. గెలుపొందిన వారికి మెడల్స్ అందజేశారు.చెస్, క్యారం, రన్నింగ్, షార్ట్ పుట్, జావలిన్ త్రో వంటి పోటీల్లో విభాగాల వారీగా అంధులు, బధిరులు, శారీరక, మానసిక దివ్యాంగులు తమ ప్రతిభను చాటారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ



దివ్యాంగుల మానసిక వికాసానికి ఇలాంటి పోటీలు ఎంతగానో దోహదం చేస్తాయని అన్నారు. జిల్లా సంక్షేమ అధికారి ఎం సరస్వతి మాట్లాడుతూ వచ్చేనెల మూడవ తేదీన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని ఈ పోటీలను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలను త్వరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా తరపున పంపించడం జరుగుతుందని తెలిపారు. బాల్య వివాహ్ ముక్త్ భారత్ పోస్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన, క్రీడ శాఖ అధికారి శ్రీనివాస్ గౌడ్, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ రాంబాబు, లయన్స్ క్లబ్ ప్రతినిధి శివ కాంత్, రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు పెండ్యాల కేశవరెడ్డి, వివిధ సంఘాల ప్రతినిధులు వెన్నం శ్రీనివాస్, మొగిలి లక్ష్మణ్, కె. నర్సయ్య, వై. సురేష్, రాజశేఖర్ రెడ్డి, ప్రభుత్వ అంధుల, బధిరుల, మానసిక పాఠశాలల చిన్నారులు పాల్గొన్నారు.



# జిల్లా కలెక్టర్, ఎస్పీలను కలిసిన అబ్జర్వర్లు

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికల కొరకు జగిత్యాల జిల్లా పరిశీలకులుగా జనరల్ అబ్జర్వర్ జి. రమేష్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ ఏం. మనోహర్‌లను నియమించబడగా గురువారం కలెక్టరేట్ కార్యాలయం లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లను కలిశారు. అనంతరం జిల్లాలో పంచాయతీ ఎన్నికల నిర్వహణ, పోలింగ్ కేంద్రాలు, ఓటర్ల సంఖ్య, ఎన్నికల వ్యయ నిర్వహణ, ఎన్నికలకు ఏర్పాట్లు తదితర అంశాలపై చర్చించారు.ఇందులో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, డిపివో రఘువరన్, జిల్లా నోడల్ ఆఫీసర్ జి. శ్రీనివాస్ గౌడ్, రేవంత్, మదన్మోహన్ ఉన్నారు.

## రామగిరి మండలం లో సర్పంచ్ లకు నామినేషన్ లు ఇవే

**సూర్య, సెంటినరీ కాలనీ**

రామగిరి మండలంలోని నాగేపల్లి లో సర్పంచ్ కొండవేన దివ్య, ఇద్దరు వార్డు సభ్యులు, రత్నాపూర్ లో రెండు సర్పంచ్ లు పల్లె ప్రతిమపివీరావు, దర్ముల వెంకటేష్, కలవచర్ల లో సర్పంచ్ రేండ్ల శారద, లొంకకేసారం సర్పంచ్ అమీనా బేగం, పన్నూరు లో అల్లం తిరుపతి, ఉడుత శంకర్, సుందిళ్ల లో సర్పంచ్ మూసుకుల నరేందర్, ఒక వార్డు మెంబర్, నవాబుపేట సర్పంచ్ గాజుల స్వరూప, బేగంపేట ఒక వార్డ్ మెంబర్ లతో మొత్తం సర్పంచ్లు 9 మంది, వార్డు మెంబర్లు 4 నామినేషన్ లు వేసినట్లు ఎంపిడివో బద్రి శైలజ రాణి తెలిపారు.



# ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి

### - ఇంచార్జి కలెక్టర్, ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ - ఎన్నికల వ్యయ వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి
### - నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి
### - ఎన్నికల వ్యయ వివరాలు నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లఘనలపై తీసుకోవాల్సిన చర్యలపై సంబంధిత అధికారులతో సమీక్షించిన ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

గ్రామ పంచాయతీ ఎన్నికలలో అధికారులు తమ ఎన్నికల విధులను నిజాయితీగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎఫ్ ఎస్ టీ, ఎస్ ఎస్ టీ, జోనల్ అధికారులకు జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో జిల్లా సాధారణ, వ్యయ పరిశీలకులు పీ రవి కుమార్, కే రాజ్ కుమార్ తో కలిసి ఇంచార్జి కలెక్టర్ గురువారం ఎన్నికల వ్యయ వివరాల నమోదు, ఎన్నికల కోడ్ ఉల్లంఘనపై తీసుకోవాల్సిన చర్యలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలు రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం ప్రతి ఒక్కరికి సమానమైన హక్కు కల్పిస్తూ పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి రాజకీయ పార్టీల కార్యక్రమాల్లో అధికారులు, సిబ్బంది పాల్గొన కూడదని స్పష్టం చేశారు.పారదర్శకంగా ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటుచేసిన ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు ఎన్నికల సమయంలో జరుగుతున్న ఉల్లంఘనలను, నగదు, మద్యం పంపిణీని గుర్తించడం, రిపోర్ట్ చేయడం ఆధారాలు సేకరించడం, రికార్డు చేయడం చాలా కీలకమని, ఎన్నికల సమయంలో అక్రమ డబ్బు, నగదు సరఫరా జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు.విధుల్లో భాగంగా ఫ్లైయింగ్ స్క్వాడ్, స్టాటిక్ సర్వలెన్స్ బృందాలు నగదు ,ఇతర ఆభరణాలు సీజ్ చేసినప్పుడు తప్పనిసరిగా వీడియో ఫుటేజ్ తీసుకోవాలని, ఏ మాత్రం నిర్లక్షం ప్రదర్శించ వద్దని సూచించారు.ఎన్నికలకు సంబంధించి అక్రమ నగదు, మద్యం పంపిణీ అరికట్టడమే మన లక్ష్యమని, సాధారణ ప్రజలకు అసౌకర్యం కలగకుండా వీలైనంత వరకు జాగ్రత్తలు వహించాలని అన్నారు. నగదు సీజ్ చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని, నగదు సీజ్ చేసే సమయంలో ఎక్కడ అప్పీల్ చేయాలనే అంశం స్పష్టంగా తెలియజేస్తూ రశీదు అందించాలని అన్నారు.ర్యాలీలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వినియోగించిన వాహనాలు, భోజనాలు తదితర ప్రతి అంశాన్ని పరిశీలించి వివరాలు నమోదు, రికార్డ్ చేయాలని సూచించారు. అక్రమ నగదు, మద్యం పంపిణీ జరగకుండా జాగ్రత్తలు వహించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘనలపై అప్రమత్తంగా ఉంటూ ఆధారాలు సేకరించాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోకి



వచ్చిన తరువాత రూ. 50 వేల కంటే ఎక్కువ డబ్బు తరలిస్తే పట్టుకొని, వీడియో తీసి పంచనామా చేయాలని, అనంతరం పట్టుకున్న డబ్బుకు సంబంధించి రసీదు అందజేయాలని సూచించారు. ఎన్నికల ప్రచారం, ర్యాలీలకు అనుమతి ఇవ్వడం, వాటిని పరిశీలించడం, ఖర్చు పై వివరించారు.సమావేశంలో నోడల్ అధికారులు శేషాద్రి, భారతి, జడ్పీ డిప్యూటీ సీఈఓ గీత, డీపీఓ షరీఫుద్దిన్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెక్ డ్యాం పై బీఆర్ఎస్ అబద్దపు ప్రచారాలు.

**- కౌశిక్ రెడ్డి బోగస్ ప్రచారాలు మానుకోవాలి. - . ఇసుక దందాను మొదలుపెట్టింది టిఆర్ఎస్ పార్టీ**

**- ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ ఆధారంగా చర్యలు తీసుకుంటాం. - కాంక్రీట్ కు,గుండు రాయికి తేడా తెలవని వ్యక్తి కౌశిక్ రెడ్డి.**

**- వొడితేల ప్రణవ్**

**సూర్య, జమ్మికుంట**

తనుగుల పరిధిలోని శంభునిపల్లి–గుంపుల చెక్ డ్యాంపై విచారణ కొనసాగుతుందనీ మరో నాలుగైదు రోజుల్లో ఎఫ్ఎస్ఎల్ రిపోర్ట్ పూర్తిస్థాయి నివేదికరాగానే బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ అన్నారు.గురువారం జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గతంలో చెప్పినట్టు ప్రజాధనాన్ని ఎవరు దుర్వినియోగం చేసిన ఊరుకోమని హెచ్చరించారు.ఈ రాష్ట్రంలో ఇసుక మాఫియాకు ప్రధాన కారణం బిఆర్ఎస్ పార్టీ నాయకులని,వాస్తవాలు తెలుసుకోకుండా హరీష్ రావు మాట్లాడడం ఆశ్చర్యంగా ఉందని,ఒకవేళ చెక్ డ్యాం పేల్చితే దాని ఆనవాళ్లు చుట్టుపక్కల పరిసరాల్లో ఉంటాయి కదా బీఆర్ఎస్ నాయకులు వాటి ఆనవాళ్లు చూపించడం లేదని అన్నారు.కరీంనగర్ వేదికగా పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు విసిరిన సవాల్ కు కౌశిక్ రెడ్డి స్పందించడం హాస్యాస్పదమని కాంక్రీట్ కి,గుండు రాయికి తేడా తెలవని కౌశిక్ రెడ్డి మాట్లాడడం సిగ్గుచేటనీ,చెక్ డ్యాం పేల్చారు అంటున్న బీఆర్ఎస్ నాయకులు కాంక్రీట్ లో



జిలేటిన్ స్టిక్స్ పెడతారా లేదా కుంగిన ప్రదేశం నుండి దూరంగా ఉన్న బండరాలలో పెడతారా అని ప్రశ్నించారు?గతంలో మేము పరిశీలించినప్పుడు అక్కడ ఇలాంటి ఆనవాళ్లు ఏం కనబడలేదని,యధాస్థితిలో ఇల్లు నిర్మించేటప్పుడు కానీ చెక్ డ్యాం కట్టేటప్పుడు కానీ కింద రాళ్లు వేసి కడతారో అలాగే సమాంతరంగా రాళ్లు ఉన్నాయని,కౌశిక్ రెడ్డి మెదడు సరిగా పనిచేయదని అందుకే పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నాడని అన్నారు.నాసిరకమైన నిర్మాణం,కమీషన్ల కక్కుర్తి కోసం నిర్మాణాలు చేపట్టడం ద్వారానే ఇలాంటి నష్టం జరిగిందని,ఇసుకపై నిర్మాణం చేపట్టడం వలన ఇంతటి అనార్థం జరిగిందని,గతంలో 2022 లో కూడా ఈ చెక్ డ్యాం కుంగిందని ఇక్కడి రైతులే చెప్తున్నారని దీంతోపాటు విలాసాగర్,తనుగుల,మల్లారెడ్డిపల్లి,పెద్దపల్లి జిల్లాలోని నాలుగు చెక్ డ్యాంములు ఆనాడు కూలిపోయాయని అన్నారు.

**- నీటి పారుదల శాఖలో ఐదేళ్ల అనుభవం ఇదేనా హరీష్ రావు?ప్రణవ్..**

ఐదేళ్లపాటు నీటిపారుదల శాఖ మంత్రిగా చేసిన హరీష్ రావు కౌశిక్ రెడ్డి మాయలో పడ్డారని అందుకే హరీష్ రావు ను రాజకీయం నుండి రాజీనామా వరకు కౌశిక్ రెడ్డి తీసుకొచ్చారని ప్రణవ్ అన్నారు.హరీష్ రావుతో పాటు అక్కడ ఉన్న మాజీ మంత్రి గంగుల కమలాకర్ కి కూడా ఈ విషయంపై అవగాహన ఉందని అందుకే అక్కడ ఏం మాట్లాడలేదని అన్నారు.గుంపుల రామభద్ర స్వామి సాక్షిగా బీఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలు చేస్తుందని మండిపడ్డారు.మరోవైపు కౌశిక్ రెడ్డి బోగస్ ప్రచారాలు చేస్తాడని,అబద్ధాలు చెప్పడంలో బీఆర్ఎస్ పార్టీకి ఆస్కార్ అవార్డు ఇవ్వచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పీసిసి సభ్యులు పత్తి కృష్ణారెడ్డి,జమ్మికుంట పట్టణ, మండల అధ్యక్షులు రమేష్,పరశు రామ్,మహిళా అధ్యక్షురాళ్ళు రేణుక,స్వప్న,సీనియర్ నాయకులు గుడెపు సారంగపాణి,ఆరుకాల వీరేశలింగం, పొనగంటి మల్లయ్య,దేశినీ కోటి,సదానందం,శివ,సలీం,శ్రీను,రామస్వామి మాజీ కౌన్సిలర్లు,యూత్ కాంగ్రెస్ నాయకులు,మైనారిటీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సర్పంచ్ పోటీదారులకు సవాళ్ల మేళం

**- రిజర్వేషన్ల ఆలస్యం... - నిధుల కొరతతో గ్రామాల్లో అభివృద్ధి నిలిచిపోయే దశ...**

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం ప్రాంతంలోని పలు గ్రామాల్లో సర్పంచ్‌గా పోటీ చేయాలనుకునే అభ్యర్థులు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారు. రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడుతుండడంతో పంచాయతీలలో పాలన దెబ్బతింది. నిధుల కొరత కారణంగా పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు నిలిచిపోయాయి. పారిశుద్ధ్య పనులకు, సిబ్బంది జీతాలకు కూడా సరిపడా నిధులు లేకపోవడంతో కొన్ని పంచాయతీలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నాయి. బిసిలకు 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలనే ఉద్దేశంతో ఎన్నికలు వాయిదా పడుతూ రావడం గ్రామస్థాయిలో నాయకత్వ లోటుకు దారి తీసింది. సర్పంచ్, ఎంపిటిసిలు లేకపోవడంతో గ్రామాల్లో అభివృద్ధి పూర్తిగా




స్తంభించింది. ఎన్నికలు నిర్వహించలేదన్న కారణంతో గ్రామపంచాయతీ నిధులను కేంద్రం నిలిపేయడం మరిన్ని సమస్యలకు కారణమైంది. స్థానిక కార్యదర్శులు స్వంత ఖర్చులతో వీధి దీపాలు, పారిశుద్ధ్యం వంటి కనీస సేవలను నిర్వహించాల్సిన పరిస్థితి ఏర్పడింది. మరోవైపు కోతులు, కుక్కల బెడద గ్రామాలను తాకిడి చేస్తోంది. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లడంతో రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ స్థాయి చర్యలు లేకపోవడం బాధితులను మరింత కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో గ్రామ ప్రజలు భవిష్యత్ సర్పంచ్ అభ్యర్థులకు ప్రత్యేక కండిషన్లు విధిస్తున్నారు. సర్పంచ్ ఎన్నికలు గ్రామాల్లో అత్యంత పోటీగా సాగుతాయన్నది తెలిసిందే. యువతలో పోటీపై ఆసక్తి పెరిగింది. పోలింగ్ శాతం ఎక్కువగా ఉండే ఈ ఎన్నికల్లో ప్రతి వర్గం తమ అభ్యర్థిని గెలిపించేందుకు ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. ఎన్నికల అనంతరం సర్పంచులు గ్రామాల్లోని ప్రజల సమస్యల నుంచి అభివృద్ధి పనుల వరకు... ఏ మేరకు పరిష్కారాలు చూపుతారో గ్రామ ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ఆదాయ వ్యయలపై అవగాహన.

**- నాబార్డ్ వారి ఆధ్వర్యంలో 5రోజులపాటు శిక్షణ**

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నాబార్డ్ వారి ఆర్థిక సహకారంతో హుస్నాబాద్ లోని జన వికాస క్షేత్ర కార్యాలయంలో బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లకు రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఆడిట్,ఫైనాన్షియల్ మేనేజ్మెంట్ పైన ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా పెద్దమ్మతల్లి ఫిషరీస్ ఎఫ్ఈఓ,పొన్నగుట్ట మల్లికార్జున స్వామి డైరీ ఫ్ పిఓ వారికి రైతు ఉత్పత్తిదారుల వార్షిక ఆడిట్ హార్థిక నిర్వహణ పైన రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు రిసోర్స్ పర్సన్స్ ఇన్ విజయ్ కుమార్,నారదాశీశ్వర్,జన వికాస గ్రామీణ




అభివృద్ధి సంస్థ సీఈవో పెండ్లి సంపత్ కుమార్ రైతు ఉత్పత్తిదారుల సంఘాల బోర్డ్ ఆఫ్ డైరెక్టర్కు శిక్షణను ఇచ్చారు.రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ఆదాయ వ్యాయలపైన అవగాహనతో పాటు బుక్ కీపింగ్,లెడ్జర్ నిర్వహణతో పాటు జవాబుదారి తనము పారదర్శకతను ఎపిఓలు పాటించినప్పుడు సుస్థిరాభివృద్ధి సాధిస్తాయని జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ కార్యదర్శి తెలిపారు.ఇన్ టైంలో ఆడిట్ చేయించుకోవడం వాటికి సంబంధించిన బుక్ ఆఫ్ రికార్డ్స్ మెయింటెనెన్స్,ఓచర్ చెక్ ఇష్యూ రిజిస్టర్ వీటిని తప్పనిసరిగా మైంటైన్ చేయాలి ప్రతిదానికి కూడా బిల్లు తప్పనిసరిగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో పొన్నగుట్ట మల్లికార్జున స్వామి డైరీ ఎపిఓ నుండి పదిమంది బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, పెద్దమ్మతల్లి ఫిషరీ సెక్యూరియోనుండి అయిదుగురు బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్, ఎపిఓల సీఈవోలు రమ్య మేఘన రాజు మొదలైన వారు పాల్గొన్నారు.

## నామినేషన్ల ప్రక్రియను తనిఖీ చేసిన రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్..

**- వెధిర సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్.**

**సూర్య రామడుగు**



పల్లెల్లో సర్పంచుల పదవి కోసం గురువారం నుండి నామినేషన్ల పర్వం మొదలైంది. రామడుగు మండల కేంద్రంతో పాటు గోపాల్రావుపేట గ్రామాలలో అధికారులు స్వీకరిస్తున్న సర్పంచి పదవి నామినేషన్ల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ కే చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

వెదిరగ్రామంలో ఎన్నికల నామినేషన్ల కేంద్రమును జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పత్తి ఆకస్మికంగా తనిఖీ చేసి అనంతరం దరఖాస్తు ఫారాలను సరైన ధ్రువపత్రాలతో తీసుకుంటున్నారా లేదా క్షుణ్ణంగా పరిశీలించారు.ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి ప్రకారం సరైన సర్పంచ్ ఎన్నికల కోసం నిలబడే అభ్యర్థులు ధ్రువపత్రాలు సమర్పిస్తున్న ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డిపిఓ జగదీశ్వర్ డిఎల్పిఓ హరికిషన్ ఎంపీడీవో రాజేశ్వరి తాసిల్దార్ రాజేశ్వరి ఎంపీ ఓ శ్రావణ్ కుమార్ ఎన్నికల గ్రామాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## ఇసుక మాఫియాకు కాంగ్రెస్ మద్దతు ఇవ్వడం దారుణం

**- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్**

**సూర్య, హుజురాబాద్**

తమ స్వార్థం కోసం ఇసుక మాఫియా తనుగుల వద్ద ఉన్న చెక్ డ్యామ్ ను ధ్వంసం చేశారని బిఆర్ఎస్ ఆరోపిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసుక మాఫియాకు మద్దతు ఇవ్వడం దారుణమని హుజురాబాద్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజురాబాద్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చెక్ డ్యాములు, కాలువలు, చెరువులు నిర్మించి ప్రజలకు, రైతులకు ఉపయోగపడే పనులు జరిగాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇసుక మాఫియా రెచ్చిపోయి తమ స్వార్థం కోసం చెక్ డ్యామ్ ను కూల్చి వేశారని అన్నారు. ప్రజలకు, రైతులకు నష్టం కలిగిన విషయాన్ని మాజీ మంత్రి టి. హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తదితరులు ఆరోపిస్తే విచారణ జరిపి నిజానిజాలు తేల్చాల్సిన అధికార పార్టీ అడ్డగోలుగా ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నిజంగా రైతులపై, ప్రజలపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమ ఉంటే చెక్ డ్యామ్ ధ్వంసం ఎలా జరిగిందో నిరూపణ చేయాలని, ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి లపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు అవాకులు, చివాకులు మాట్లాడుతున్నారని, ఇది విని ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ప్రజల పక్షాన ప్రతిపక్షం పోరాటం చేస్తుంటే ఇసుక మాఫియాకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలవడం, వారికి మద్దతుగా మాట్లాడడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు రైతుల పక్షాన, ప్రజల పక్షాన ఉండాలని, ప్రజల ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. ఇమ్రాన్, నాయకులు పంజాల కుమారస్వామి, కొండ్ర నరేష్, అనిల్, పంజాల శ్రీధర్, ఎం. శ్రీనివాస్, సతీష్ గౌడ్, ఎర్ర రాజ్ కుమార్, తులసి లక్ష్మణమూర్తి, డిష్ రమేష్, దిల్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్లు షురూ

**సూర్య గంగాధర**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గంగాధర మండలంలో గురువారం నుండి నామినేషన్ పక్రియ ప్రారంభం అయింది.మండలం లోని 33గ్రామపంచాయతీ లకు తొలి రోజు 29సర్పంచ్ అభ్యర్థి నామినేషన్లు, 32వార్డు సభ్యులుగా నామినేషన్ దాఖలు చేశారు. గ్రామాలలో ఎన్నికల వేడి మొదలైంది. ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం కొనసాగిస్తున్నారు.

# బీసీ రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం ఆగదు

## - బీసీ సాధికారిత సంఘం నేతలు కొండ దేవయ్య, పోలాస నరేందర్

**సూర్య,వేములవాడ**

హైద్రాబాద్ విద్యానగర్ లోని అర్ కృష్ణయ్య బీసీ జేఏసీ చైర్మన్ నివాసంలో గురువారం బీసీ సాధికారిత సంఘ రాష్ట్ర నేతల సమావేశం నిర్వహించారు.దీనికి రాష్ట్ర జెఏసి కన్వీనర్ కొండ దేవయ్య, ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పోలాస నరేందర్ లు హాజరయ్యారు. వారు మాట్లాడుతూరాజ్యాంగ బద్దంగా, చట్టబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, మాట మార్చి 46 జీవోతో పంచాయతీ ఎన్నికలు జరపడాన్ని సమిష్టిగా ఖండించారు.46 జీవోతో పంచాయతీ ఎన్నికల్లో పాత రిజర్వేషన్లు 23 శాతం కాకుండా,కేవలం 17 శాతం అమలు జరుగుతుండడం బీసీ రిజర్వేషన్లకు తూట్లు పొడవడమే అని అన్నారు. పంచాయతీ ఎన్నికల జీవో 46 ను తక్షణమే రద్దు చేసి,ఎన్నికలను నిలుపుదల చేసి,డిసెంబర్ 1 నుండి జరిగే పార్లమెంట్లో బిల్లుల ఆమోదంకై పోరాడాలని పిలుపునిచ్చారు.బీసీ రిజర్వేషన్ల అమల్లో రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తుందని,చట్టబద్ధంగా,రాజ్యాంగ బద్ధంగా బీసీలకు కామారెడ్డి డిక్లరేషన్ లో ఇచ్చిన హామీ మేరకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం



రిజర్వేషన్లు కల్పించాకే ఎన్నికలు జరిపిస్తామని సిఎం రేవంత్ రెడ్డి పలుమార్లు,పలు సందర్భాల్లో ప్రస్తావించి,చివరకు మాట తప్పి 46 జీవోతో 42 శాతం పార్టీపర రిజర్వేషన్లతో ఎన్నికలు జరుపుటకు ప్రభుత్వం ఎన్నికలను నిర్వహించ డాన్ని తీవ్రంగా ఖండిస్తూ,గతంలో బీసీలకు కల్పించిన 23 శాతం రిజర్వేషన్లు కూడా దక్కడం లేదని, కేవలం బీసీలకు 17 శాతం మాత్రమే రిజర్వేషన్లు అందుతున్నాయని వాపోయారు. 46 జీవోతో పంచాయతీ ఎన్నికలు జరుపుతుండడం వల్ల ,బీసీ రిజర్వేషన్లకు తూట్లు పడుతున్నాయని, వెంటనే జీవో 46 ను రద్దు చేయాలని,ఎన్నికలను నిలుపుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇప్పటికే పలు గ్రామాల్లో, మండలాల్లో, జిల్లాల్లో బీసీ జనాభా దామాషాన రిజర్వేషన్లు అమలు జరగడం లేదని,బీసీ రిజర్వేషన్లు తప్పుల తడకగా మారాయని పలువురు ఎన్నికల్లో పోటీ చేసే ఆశావాహులు కోర్టులను ఆశ్రయించడం జరిగిందని,చట్టబద్ధంగా కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం బీసీలకు స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించి తీరాలని ప్రభుత్వాన్ని సమావేశంలో డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో ప్రభుత్వం ఇచ్చిన మాట నిలుపుకొనే వరకు బీసీ సంఘాలు సమిష్టిగా ఉద్యమాన్ని నిర్వహించాలని, పోరాటం ఆపేది లేదని సమావేశంలో పాల్గొన్న బీసీ సంఘాల నేతలు, జేఏసీ సంఘాల నేతలు నిర్ణయించారు. ఈ సమావేశంలో కొండ దేవయ్య రాష్ట్ర బీసీ జేఏసీ కన్వీనర్,రాష్ట్ర గౌరవ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం, పోలాస నరేందర్ రాష్ట్ర నేత,ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు ఉత్తర తెలంగాణ, పోలాస వాసు రాష్ట్ర బీసీ సాధికారిత సంఘం కార్యదర్శి, ఆర్వి మహేందర్ గ్రేటర్ హైద్రాబాద్ అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం నేతలు తదితరులు పాల్గొన్నారు.

## తానా సమ్మేళనానికి లింగన్నపేట విద్యార్థులు ఎంపిక

### - పద్యం,వచన కవిత విభాగాల్లో ఎంపికైన రిషిక,రాజశేఖర్

**సూర్య గంభీరావుపేట**





ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) ప్రపంచ సాహిత్య వేదిక ఈ నెల 30న ఆన్ లైన్ లో అంతర్జాతీయ బాల రచయితల సమ్మేళనం బాల సాహిత్య భేరిని నిర్వహించనుంది. గంభీరావుపేట మండలం లింగన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు పి రిషిక, బి. రాజశేఖర్ లు పద్యం, వచన కవిత విభాగాల్లో పాల్గొననున్నారు. చక్కని ప్రతిభ కనబరిచి విద్యార్థులు అంతర్జాతీయ స్థాయికి వెళ్లిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంటి గంగారాం ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## ఈ నెల 30న సిరిసిల్లలో జరిగే మహాసభలకు తరలిరావాలి

**సూర్య,ఇల్లంతకుంట**



ఈ నెల 30 న రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రం లో నిర్వహించబోయే సిఐటియు మహాసభలకు కార్మికులు భారీగా తరలిరావాలని హామాలి కార్మిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు సావనపల్లి రాములు పిలుపునిచ్చారు. గురువారం మండలం లోని రేపాక గ్రామంలోఉన్న కార్మికులు పెద్ద ఎత్తున తరలి రావాలని, కరపత్రాలను అందజేశారు. కార్మిక సంక్షేమమే మన జయమంటూ పోరాడుతున్న సిఐటి యు కు మనమంతా మనమెంతో మన బలాన్ని చూపించాలంటే చెమటోర్చి కష్టపడి పనిచేస్తున్న కార్మికుల కష్టాలకి కనీస వేతనం అందాలంటే ఈ మహాసభలో ప్రతి ఒక్క కార్మికుడు అమాలి అయితే నేమి భవన నిర్మాణం అయితే నేమి ఎలక్ట్రీషన్ పాలంబర్ వివిధ రంగాలలో పనిచేసే కార్మికులంతా భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పందుగ రామాంజనేయులు, ప్రశాంత్, ఏట్ల రాజు, చంద్రయ్య, మీసాల మహేష్, బైక్ రవి, అనిల్, వెంకటేష్, పందుగ రాజు,తదితరులు ఉన్నారు.

## భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలోజాతీయ గీతాలాపన

**సూర్య జగిత్యాల అర్బన్**




బంకించంద్ర చటర్జీ రాసిన వందే మాతర గేయం 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం భారత్ సురక్ష సమితి ఆధ్వర్యంలో జగిత్యాల గీత విద్యాలయం పాఠశాలలో జాతీయ గీతాలాపన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులచే వందేమాతర గీతాన్ని ఆలపింపజేశారు.ఈ సందర్భంగా భారత్ సురక్ష సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ కౌన్సిలర్ ఏసీఎస్ రాజు పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి వందేమా తర గేయం భారతీయులందరికీ స్ఫూర్తి నిచ్చిన గేయమని 1875లో బంకిం చంద్ర చటర్జీ దీని రాశాడని ఇప్పటికీ 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా సంవత్సరం పాటు కేంద్ర ప్రభుత్వము ఉత్సవాలను నిర్వహి స్తుందని ప్రతి భారతీయుడు దేశభక్తిని పెంపొందించుకోవాలని మాట్లాడా రు.ఈ కార్యక్ర మంలో ప్రధాన కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథ, కార్యదర్శి సింగం గంగా ధర్, ఉపాధ్యక్షుడు వేముల పోచమల్లు, బీసీ సంక్షేమ సం ఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు మాజీ కౌన్సిలర్ అరవ లక్ష్మి, సమరసత వేదిక జిల్లా అధ్యక్షులు చిట్ల గంగాధర్, నరేందుల శ్రీనివాస్, గాదాసు భూమన్న, కొత్తకొండ బాలన్న, తునికి అంజన్న, ఆర్ఎస్ఎస్ వీరన్న, బొందుకూరి శ్రీనివాస్, గీత విద్యాలయం ప్రధానోపాధ్యాయులు శివకుమార్ వారి ఉపాధ్యాయ బృందం ,అశోక్ రావు వద్దినేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## బుగ్గారం మండలం తపస్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా బుర్ర కిషోర్, తిరునగరి ప్రకాష్

**సూర్య ధర్మపురి**



జగిత్యాల జిల్లా బుగ్గారం మండల తపస్ అధ్యక్షులుగా బుర్ర కిషోర్, ప్రధాన కార్యదర్శిగా తిరునగరి ప్రకాష్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం బుగ్గారం మండలములోని ఎంపీపీఎస్ యశ్వంతరావుపేట పాఠశాలలో ఏర్పాటుచేసిన తపస్ బుగ్గారం మండల కార్యవర్గ సమావేశం లో తపస్ రాష్ట్ర కార్యదర్శి రొట్టె శ్రీనివాస్, జిల్లా కౌన్సిలర్ రఘునందన్ ఎన్నికల అధికారులుగా వ్యవహరించి వీరి ఎన్నికను ప్రకటించారు. ఈ సందర్భంగా రొట్టె శ్రీనివాస్ మాట్లాడుతూ ఏళ్లతరబడిగా అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయుల సమస్యల్ని పరిష్కరించాలని, పీఆర్సి ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జీవో 317 పెండింగ్ డిఏ లు మహిళా ఉపాధ్యాయులకు సర్వీస్ కాలంలో చైల్డ్ కేర్ సెలవులు ఎప్పుడైనా ఉపయోగించుకునే వెసులుబాటు కల్పించాలన్నారు. మధ్యాహ్న భోజన నిర్వహణ నుండి పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని శ్రీనివాస్ కోరారు. సర్వీస్ లో ఉన్న ఉపాధ్యాయుల కు టెట్ పరీక్షనుండి మినహాయింపు ఇవ్వాలని అదేవిధంగా ఎన్నికల సమయంలో ఇచ్చినమాట ప్రకారంగా ఉద్యోగ, ఉపాధ్యాయులం దరికీ పాత పెన్షన్ పద్ధతిని వర్తింపచేయాలని శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులకు వారు శుభాకాంక్షలు తెలియ చేశారు. ఈ సమావేశంలో ఉపాధ్యాయిని ఉపాధ్యాయు లు కిషోర్, ప్రకాష్, పెద్దయ్య, రమేష్ ప్రణీత్, షాలిని, భారతి, శ్రీధర్, శ్రీలత పాల్గొన్నారు.

## శ్రీ భక్త మార్కండేయ దేవాలయములో శ్రీ గురు చరిత్ర దత్త పారాయణం ప్రారంభం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జగిత్యాల పట్టణంలోని శ్రీ భక్త మార్కండేయ దేవాలయములో గురువారం శ్రీ భక్త మార్కండేయ స్వామి, శ్రీ గాయత్రి అమ్మవారికి, శ్రీ సీతారామచంద్రస్వామి వారికి ప్రత్యేక పూజలను నిర్వహించి, శ్రీ గురు దత్త జయంతి సందర్భంగా వారం రోజులపాటు జరిగే శ్రీ గురు చరిత్ర దత్త పారాయణం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో శ్రీ గురు దత్తాత్రేయ స్వామి చిత్రపటాన్ని ఏర్పాటు చేసి వలు పుష్పాలతో స్వామివారిని అలంకరించి ప్రత్యేక పూజలను నిర్వహించి మంగళహారతులను సమర్పించారు. అనంతరం భక్తులు మహిళలు సామూహిక శ్రీ గురు దత్తాత్రేయ పారాయణాన్ని భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ అధ్యక్షులు బోగ గంగాధర్ మాట్లాడుతూ ఈరోజు నుండి వచ్చే నెల 4 తేదీ వరకు ఈ పారాయణం దత్తాత్రేయ జయంతి వరకు జరుగున అని అదే రోజు స్వామివారికి ప్రత్యేక పూజలు పంచామృతాభిషేకాలు భక్తుల స్వహస్తాలతో నిర్వహించడం జరుగునని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అదేవిధంగా అదే రోజు అన్న ప్రసాదాన్ని ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బోగ గంగాధర్, ఆలయ అర్చకులు మేడిపల్లి శ్రీనివాస శర్మ, ప్రధాన కార్యదర్శి గాదాసు రాజేందర్ బోగ రాజు, మానపురి మహేష్, కొక్కుల ప్రభాకర్, కార్యవర్గం సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులకు కౌన్సిలింగ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కొడుకులు, కోడళ్లకు తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ కౌన్సిలింగ్ నిర్వహించారు. గురువారం జిల్లా కేంద్రంలోని సీనియర్ సిటిజెన్స్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రానికి జిల్లాలోని జగిత్యాల రూరల్ మండలం, ధర్మపురి, సారంగాపూర్, కొడిమ్యాల, రాయికల్ మండలాలకు చెందిన వివిధ గ్రామాల కొడుకులు, కోడళ్ళను వారి వృద్ధ తల్లిదండ్రుల ఫిర్యాదులపై పిలిపించి తల్లిదండ్రులను పోషించకుండా, నిరాదరణకు గురి చేస్తే వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ రెవిన్యూ డివిజనల్ అధికారి 6 నెలలకు పైగా జైలు శిక్ష వేస్తారని, తల్లిదండ్రుల ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకుంటే వాటిని తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్చే అధికారం కలెక్టర్కు ఉందని,అలాగే తండ్రి మెడికల్ ఇన్ వాలిడేషన్పై ఉద్యోగం పొందిన వారు తల్లిదండ్రులను నిరాదరిస్తే కలెక్టర్ సస్పెండ్ చేస్తారని హరి అశోక్ కుమార్ హెచ్చరించారు. ధీంతో ఒప్పంద పత్రాలు రాసిచ్చి వెంట తీసుకెళ్లారు. కౌన్సిలింగ్లో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పి. హన్మంత్ రెడ్డి, వెల్ముల ప్రకాష్, గౌరి శెట్టి విశ్వనాథమ్, ,ఇంద్రయ్య, కరుణలు పాల్గొన్నారు.

## ఒలింపియాడ్ పోటీల్లో అనంతారం జడ్పి హెచ్ఎస్ విద్యార్థులు ప్రథమ స్థానం

**సూర్య,ఇల్లంతకుంట**



మండలంలో నిర్వహించిన "ఒలింపియాడ్ ఎడ్ క్వెస్ట్ టాక్" పోటీల్లో అనంతారం జెడ్.పి. హెచ్ఎస్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచారు.సీనియర్ విభాగంలో 10వ తరగతి విద్యార్థిని జే.వర్షిత ప్రథమ స్థానాన్ని సాధించగా,జూనియర్ విభాగంలో 6వ తరగతి విద్యార్థి కే.సాయిరోహిత్ కూడా ప్రథమ స్థానంలో నిలిచారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే.శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,విద్యార్థులు ఇలాంటి ప్రతిభ చూపించడం పాఠశాల గర్వకారణమని,విజేతలను అభినందించారు.ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారిసి హెచ్ శ్రీనివాస్ గౌడ్ సర్టిఫికెట్లు అందజేసి,విజేతలకు మరిన్ని స్థాయిలలో విజయం సాధించా లంటే చదువు పై దృష్టి సారించమని సూచించారు. ముఖ్యంగా,గురువుల బోధన బాగుంటేనే విద్యార్థులు పై స్థాయికి చేరతారన్నారు.ఈ సందర్భంలో గైడ్ టీచర్ బి.కవితను ప్రత్యేకంగా గుర్తించి,ఇంగ్లీష్ విభాగంలో ఆమె మార్గదర్శకత్వం ద్వారా విద్యార్థుల విజయానికి ప్రధాన పాత్ర వహించిందని అభినందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఉద్యమంలో పాత్ర లేని వారు అధికారం చెలాయిస్తున్నారు

**-మాజీ పార్లమెంటు సభ్యులు వినోద్ కుమార్ - నవంబర్ 29న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో దీక్ష దివస్**

**- తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు అందించడమే లక్ష్యం**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

తెలంగాణ ఉద్యమంలో ఎలాంటి పాత్ర లేనివారు, ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారు రాష్ట్రంలో అధికారాన్ని చలాయిస్తున్నారని మాజీ పార్లమెంటు సభ్యులు,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బోయిన్పల్లి వినోద్ కుమార్ ఆరోపించారు. గురువారం సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ జిల్లా కార్యాలయం, తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ నేతృత్వంలో తెలంగాణ వచ్చుడో, కేసీఆర్ సచ్చుడో అనే నినాదంతో తెలంగాణ ఉద్యమం చేపట్టి, ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించామని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో అత్యంత ప్రధానమైన ఈ నేపథ్యాన్ని భావితరాలకు స్ఫూర్తి నింపే ఉద్దేశంతో నవంబర్ 29న బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్ వద్ద





దీక్ష దివస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. తెలంగాణ ఉద్యమకారులపై తుపాకీ ఎక్కిపెట్టి,ఉద్యమాన్ని వ్యతిరేకించిన వారు ఈరోజు తెలంగాణ రైసింగ్ అంటూ మాట్లాడడం హాస్యాస్పదం అన్నారు. దగా పడ్డ తెలంగాణ విముక్తి కోసం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ తెస్తామని చెప్పాం, ప్రత్యేక తెలంగాణ తీసుకొచ్చామని ఆయన అన్నారు. బిఆర్ఎస్ పాలనపై పచ్చి అబద్ధాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఒక్క హామీ నెరవేర్చకుండా ప్రజలను మోసానికి గురి చేస్తుందని, ఈ విషయంలో ప్రజలను చైతన్యవంతులను చేస్తామని వినోద్ కుమార్ అన్నారు. నవంబర్ 29న జరిగే దీక్ష దివస్లో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొని కెసిఆర్ ఉద్యమ స్ఫూర్తిని భావితరాలకు తెలియచెప్పేలా కార్యక్రమాన్ని రూపొందిస్తామని ఆయన అన్నారు. ఈ విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జిందం చక్రపాణి, మాజీ జెడ్పీ చైర్మన్ నేలకొండ అరుణ, సెస్ విద్యుత్ సంస్థ చైర్మన్ చిక్కాల రామారావు, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు గూడూరు ప్రవీణ్,బొల్లి రామ్మోహన్,ఆకునూరి శంకరయ్య, గుండ్లపల్లి పూర్ణచందర్ తోపాటు పలువురు బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చెక్ డాం నిందితులను శిక్షించాలి

**- మరమ్మతులు చేసి రైతుల పంటలను రక్షించాలి**

**- మాజీ మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు**

**సూర్య జమ్మికుంట**



తనుగుల చెక్ డాం ధ్వంసం అయిన ఘటనలో నిందితులు ఎవరైనా వారిని శిక్షించాలని అదే సమయంలో వచ్చే యాసంగి సీజన్లో ఆ ప్రాంతంలో పంటలు ఎండిపోకుండా చెక్ డాం కు మరమ్మత్తులు చేసి రైతుల పంటలను కాపాడాలని మున్సిపల్ చైర్మన్ రాజేశ్వరరావు డిమాండ్ చేశారు జమ్మికుంట లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇసుక మాఫియా ఆధ్వర్యంలో చెక్ డాం ధ్వంసమైనట్లు ఆధారాలు కనబడుతున్నాయని అదే విధంగా ఆ ప్రాంత రైతులు సైతం అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని అన్నారు కానీ కాంగ్రెస్ నాయకులు నిజాన్ని కప్పిపుచ్చడానికి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు నాసిరకం నిర్మాణం వల్ల చెక్ అండ్ ధ్వంసం అయితే నిర్మాణం చేపట్టిన కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్టులో పెట్టి వారి నుండి డబ్బు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు బ్లాస్టింగ్ వల్ల ధ్వంసం అయితే నిందితులను గుర్తించి కఠినంగా శిక్షించాలని అదే సమయంలో రైతులకు ఇబ్బందులు కలగకుండా చెక్ డ్యామ్ కు మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో కేడీసీసీ వైస్ చైర్మన్ పింగిలి రమేష్ జమ్మికుంట సొసైటీ చైర్మన్ పొన్నగంటి సంపత్ టిఆర్ఎస్ నాయకులు టంగుటూరి రాజ్ కుమార్ బొద్దుల రవీందర్ దిలీప్ గాజుల భాస్కర్ జుగురు సదానందం దయ్యాల శ్రీనివాస్ వెంకటేష్ జానీ యాదా సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## నేపథ్యంలో పరిషత్ కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులతో కలిసి సమావేశం

**సూర్య వీర్నపల్లి**

వీర్నపల్లి మండల కేంద్రంలోని ఎన్నికల నేపథ్యంలో పరిషత్ కార్యాలయంలో అన్ని పార్టీల నాయకులతో కలిసి ఇంచార్జ్ ఎంపీడీవో శ్రీలేఖ, మండల తాసిల్దార్ ముక్తార్ పాషా, మండల ఎస్సై వేముల లక్ష్మణ్, నాయకులతో కలిసి, గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ. అన్ని పార్టీల నాయకులకు పలు సూచనలు చేశారు.



## శంకరపట్నం మండలంలో పంచాయతీ ఎన్నికల పరిశీలన

**-ఎంసిసి పాటించాలని పోలీసుల సూచన**

**సూర్య, శంకరపట్నం**



గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో శంకరపట్నం మండలంలో భద్రతా ఏర్పాట్లు, పోలింగ్ కేంద్రాల పరిశీలనను పోలీసు అధికారులు గురువారం నిర్వహించారు. హుజురాబాద్ ఏసిపి మాధవి, రూరల్ సిఐ వెంకట్ స్థానిక ఎస్ఐ శేఖర్ రెడ్డితో కలిసి తాడికల్, ఎరడపల్లి, ఆర్కండ్ల, మక్తా, కేశవపట్నం, కరీంపేట్, ఇప్పలపల్లి, అంబాలపూర్ గ్రామాల్లోని పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రజలతో మాట్లాడిన అధికారులు ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసిసి) నిబంధనలను వివరించారు. రాజకీయ ప్రలోభాలు, డబ్బు, బహుమతుల పంచకం, ఓటర్ల పై ఒత్తిడి, బెదిరింపులు పూర్తిగా నిషేధమని స్పష్టం చేశారు. నిర్ణీత సమయం మించి ఎన్నికల ప్రచారం, అనుమతులు లేని వాహనాల వినియోగం చట్టవిరుద్ధమని పేర్కొన్నారు. పోలింగ్ కేంద్రాల వద్ద శాంతి, క్రమశిక్షణ పాటించాలని, గుంపులు గుమికూడడం, గొడవలకు పాల్పడే ప్రయత్నాలు నేరమని వారు పేర్కొన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం, అభ్యంతరకర కంటెంట్, ద్వేషపూరిత పోస్టుల పై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఎన్నికలు పూర్తిగా శాంతియుతంగా జరిగేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. ప్రజలు నిబంధనలు పాటిస్తూ స్వేచ్ఛగా ఓటు వాడాలని సూచించారు.

## ఐఎంఏ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

**సూర్య బీర్పూర్**



రక్తదాతల సహకారంతో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నప్పటికీ ఇంకా రోగులకు రక్తం కొరత తీరటం లేదని దాని కొరకు మరింతమంది రక్త దాతలు ముందుకు రావాలని డాక్టర్ గూడూరి హేమంత్, ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జగిత్యాల శాఖ అధ్యక్షులు పిలుపునిచ్చారు.భీర్పూర్ మండలంలోని తుంగూర్ గ్రామంలోని పద్మశాలి సంఘ భవన్లో ఐఎంఏ ఆధ్వర్యంలో గ్రామ యువత సహకారంతో రక్తదాన శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి రక్తదాతలే రేపటి ప్రాణదాతలను కొనియాడారు.ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ ఆకుతోట శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఐఎంఏ ఆధ్వర్యంలో ప్రతి మాసం చివరి వారంలో రక్తదాన శిబిరాన్ని నిర్వహిస్తున్నామని రక్త దాతలు అధిక సంఖ్యలో పాల్గొని రక్తం కొరత తీరుటకు కృషి చేయాలని కోరారు. ఈ శిబిరంలో 34మంది తుంగూర్ గ్రామ యువకులు రక్తదానం చేశారు. రక్తదాతలందరికి ప్రశంసా పత్రాలని అందించారు.ఈ కార్యక్రమంలో ద్యావన పెల్లి జలంధర్, వొద్దిపర్తి మధు కుమార్ ఆచార్యులు, ఆడేపు రమేష్ ,మిట్టపెల్లి శ్రీనివాస్ బ్లడ్ బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మొదలైన నామినేషన్ల పర్వం

**సూర్య రుద్రంగి**



గ్రామపంచాయితీ ఎన్నికల నగారా మోగడంతో గ్రామాల లో సర్పంచ్, వార్డు మెంబర్లకు నామినేషన్ పర్వం గురువారం నుండి ప్రారంభంకాగా మండలంలోని గ్రామాల్లో ఎన్నికల సందడి నెలకొంది. నామినేషన్ కొరకు మండలంలో మొత్తం నాలుగు క్లస్టర్లు రుద్రంగి, మానాల, బడి తండా, దెగావత్ తండాలో ఏర్పాటు చేశారు. ముహూర్తం, అభ్యర్థుల ఎంపిక కసరత్తుతో నామినేషన్ ప్రక్రియ కొనసాగగా మొదటి రోజు రుద్రంగిలో సర్పంచ్ కు రెండు నామినేషన్లు వేశారు. అడ్డా బోర్ తండాలో ఒకరు, రూప్లానాయక్ తండాలో ఒకరు సర్పంచు నామినేషను వేశారని ఎంపీడీఓ నటరాజన్ తెలిపారు. మండలం మొత్తం.10 గ్రామపంచాయితీలు ఉండగా ఇప్పటికే పలు తండా గ్రామపంచాయితీలు ఏకగ్రీవంగా అడుగులు వేయడంతో మొదటిరోజు తండాల్లో నామినేషన్ వేయకపోవడం ఇందుకు నిదర్శనం రేపటినుండి గ్రామాల్లో నామినేషన్లు మరింత జోరందుకొని ఉన్నాయి.

## భూగర్భ గనుల జిఎం పర్యటన

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ అడ్రియాల లాంగ్ వాల్ గనిని గురువారం కార్పొరేట్ భూగర్భ గనుల విభాగం జనరల్ మేనేజర్ రఘురాం రెడ్డి సందర్శించారు. వారికి అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను భద్రత తో సాధించడానికి తీసుకుంటున్న చర్యలను వివరించారు. అనంతరం లాంగ్ వాల్ 3వ ప్యానెల్ సాల్వేజింగ్ పనుల పురోగతి, 4వ ప్యానెల్ తయారీ పనులపై చర్చించారు. అనంతరం 3వ సీమ్ పంచ్ ఎంట్రీ లో రోడ్ హెడర్, బెల్ట్, యంత్రాల అవసరాల పనులను పరిశీలించారు. వారు మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం లాంగ్వాల్ సాల్వెజింగ్ పనులు త్వరగా పూర్తి చేసి, లాంగ్ వాల్ నుండి భద్రత తో కూడిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలని అందుకు తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ కె.యాదయ్య, ఎస్వోటు జిఎం బండి సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్ కె.జనార్ధన్, ప్రాజెక్ట్ ఇంజనీర్ టి.రఘురాం, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## పీఆర్టీయూ సారంగాపూర్ మండల అధ్యక్షుడుగా శ్రీనివాస రావు

**సూర్య సారంగాపూర్**



సారంగాపూర్ మండల పీఆర్టీయూ అధ్యక్షుడుగా జాకిలెటి శ్రీనివాస రావు,ప్రధాన కార్యదర్శి గా సిర్ర శ్రీనివాస్ లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పరిశీలకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు శ్రీనివాస రావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.ప్రభుత్వం నుండి రావలసిన 5 డీఏ లను, పీఆర్సీ ప్రభుత్వం త్వరగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ కన్వీనర్ రవి కుమార్,గంగారెడ్డి, శ్రవణ్ కుమార్,గంగారెడ్డి, మధు,మునిందర్,శివకుమార్,పెద్దూరి శంకర్,సభ్యులు పాల్గొన్నారు.

## పంచాయతీ ఎన్నికల సందడి ప్రారంభం

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలంలో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల పర్వం గురువారం నుంచి సందడిగా సాగింది. మండల వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 8 నామినేషన్ సెంటర్లలో ఉదయం నుంచే అభ్యర్థులు, అనుచరులతో హడావుడిగా మారాయి. కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు మధ్య నామినేషన్లు స్వీకరించారు.మొదటి రోజే నామినేషన్లకు భారీ స్పందన నమోదైంది.సర్పంచ్ పదవికి 16 మంది బరిలోకి దిగి నామినేషన్లు దాఖలు చేశారు.12 వార్డులకు వార్డుసభ్యుల నామినేషన్లు కూడా సమర్పించబడ్డాయి.ఎన్నికల తతంగం మొదలైన వెంటనే గ్రామాలు రాజకీయ చర్చలతో కిక్కిరిసిపోతున్నాయి. అధికారులు ఎన్నికల సంబంధిత ఏర్పాట్లను సజావుగా కొనసాగిస్తున్నామని ఎంపీడీవో స్నిగ్ధ తెలిపారు.

# 'ఆది'ని విమర్శించే స్థాయి చోటామోటా నేతలకు లేదు

## - డబుల్ బెడ్ రూంలపై బీఆర్ఎస్ దుష్ప్రచారాలు - కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్

**సూర్య వేములవాడ**

ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌ని విమర్శించే స్థాయి బీఆర్ఎస్ చోటామోటా నేతలకు లేదనీ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ అన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతల ద్వంద్వ నీతిపై ద్వజమెత్తారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి బీఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావు పూర్తిగా సైలెంట్ అయిపోయారని, కానీ పట్టణ బారాస పార్టీ నేతలు మాత్రం ఎందుకు వైలెంట్ అవుతున్నారని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్ ప్రశ్నించారు. వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నివాసంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంత మంది చోటామోటా (బీఆర్ఎస్) పార్టీ నేతలు ఆది శ్రీనివాస్‌ను విమర్శిస్తున్నారని, అయితే వారిది తమ నాయకుడిని విమర్శించే స్థాయి కాదని దుయ్యబట్టారు. నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడాల్సిన ప్రధాన వ్యక్తిని శాశ్వతంగా జర్మనీ పంపించారని, వందలాది కోట్ల రూపాయలతో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ముఖ్య నేతలైన కెసిఆర్, కేటీఆర్, హరీష్ రావు, చల్మెడ లక్ష్మీనరసింహారావు సైతం సైలెంట్ అయ్యారని వివరించారు. డబల్ బెడ్ రూమ్‌ల నిర్మాణాలపై ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేస్తే, త్వరలోనే 144 మంది లబ్ధిదారులతో వారి ఇళ్లను ముట్టడిస్తామని ఆయన తీవ్రంగా హెచ్చరించారు. అంతేకాక, కొంతమంది పక్క పార్టీ నేతలు రాత్రుల్లో తమ నాయకుడితో మాట్లాడి తమ పనులు చేయించుకుంటూ, మళ్లీ పగలు అభివృద్ధి పనులను విమర్శిస్తున్నారని గుర్తు చేశారు. అలాంటి నాయకు లను ప్రజలు ఇప్పటికే దూరం పెట్టారని, మరికొద్ది రోజుల్లోనే బీఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని హెచ్చరించారు. రాబోయే మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు దొరకని పరిస్థితి ఏర్పడుతుందని, త్వరలోనే ఆ పార్టీ రాష్ట్రంలో కనుమరుగు కావడం ఖాయమని కాంగ్రెస్ నేతలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక రమేష్, కూరగాయల కొమురయ్య, ఖమ్మం గణేష్, వస్తాది కృష్ణ, పుల్కం రాజు, పులి రాంబాబు గౌడ్, బింగి మహేష్, ఇప్పపుల అజయ్, ఫిర్ మహమ్మద్,అన్నారపు శ్రీనివాస్, నాగుల రాము, దూలం భూమేష్, కట్కూరి శ్రీనివాస్ తదితర పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వ నిధులతోనే తెలంగాణలో గ్రామాల అభివృద్ధి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



బీఆర్ఎస్ బాటలోనే తెలంగాణా కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తోందని, అవినీతి అక్రమాలు చేయడంలో గత ప్రభుత్వంతో పోటీపడుతోందని పెద్దపల్లి బిజెపి మాజీఎమ్మెల్యే గుజ్జుల రామక్రిష్ణారెడ్డి ధ్వజమెత్తారు. గురువారం ఆయన క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామక్రిష్ణారెడ్డి మాట్లడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు ఎక్కువ స్థానాల్లో విజయబావుటా ఎగురవేయనున్నారని ధీమావ్యక్తం చేశారు. ఓటర్లను ప్రలోభపెట్టి రెండుపార్టీలు గెలవాలని కలలు కంటున్నాయని, కానీ ప్రజలుమాత్రం వారి కుట్రలను బొందపెట్టనున్నారని పేర్కొన్నారు. గ్రామాల అభివృద్ధి కేంద్ర ప్రభుత్వ నిధులతోనే జరుగుతున్నదన్న ఆయన, బిజెపి అభ్యర్థులను గెలిపిస్తే గ్రామాలకు మరిన్ని ఎక్కువ నిధులు తీసుకురావడానికి ఆస్కారం ఉందన్నారు. గ్రామ పంచాయతి సిబ్బందికి వేతనాలు చెల్లించలేని దుస్థితికి కాంగ్రెస్ పార్టీ దిగజారిందని, అందుకే తప్పని పరిస్థితుల్లో హడావుడిగా ఎన్నికల నోటిఫికేషను ఇచ్చిందని ఆరోపించారు. కాబట్టి ఎన్నికల్లో కాంగ్రెసును తిరస్కరించాలని పిలుపునిచ్చారు. దేశవ్యాప్తంగా బిజెపికి ఆధరణ పెరిగిందని, రాష్ట్రంలో కూడా నిర్ణయాత్మక శక్తిగా అవతరిస్తామని స్పష్టం చేశారు. జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసే శక్తి స్థానిక ఎన్నికలకు ఉందని, నిజాయతిగా పనిచేసే బిజెపి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే కాశిపేట లింగయ్య, సీనియర్ నాయకులు మీస అర్జున్ రావు, కన్నం అంజయ్య, ఠాకూర్ రాంసింగ్, కడారి అశోక్ రావు, నిర్మల, పల్లె సదానందం, పర్శ సమ్మయ్య, వెల్లంపల్లి శ్రీనివాసరావు, అక్కెపల్లి క్రాంతి కుమార్, మంథెన క్రిష్ణ, చిలివేరు ఓదెలు, ఎండి ఫహీం, చాతరాజు నరేష్, కొమిరిశెట్టి రమేష్, మోర మనోహర్, జెట్టి రాజు, ఆది సతీష్, ముస్త్యాల సంతోష్, ముప్పిడి సమ్మన్న, వేల్పుల లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీషు ఒలంపియాడ్ ఎడ్యుకేస్ట్ టాక్‌లో ప్రతిభ చాటిన ఇల్లందకుంట విద్యార్థులు

**సూర్య,ఇల్లందకుంట**




పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో మండల స్థాయి తెలంగాణ, ఎడ్యుకేస్ట్ టాక్ మండల స్థాయి పోటీలలో గురువారం పాఠశాల కాంప్లెక్స్ ఆవరణలో ప్రధానోపాధ్యాయుల సమక్షంలో మండలంలోని ఆరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, కేజీబీవీ ఇల్లందకుంట, మోడల్ స్కూల్ టేకుర్తి పాఠశాల విద్యార్థులు పెన్ పేపర్ కాంపిటీషన్ రాత పరీక్ష, ఎలోకేషన్ ఉపన్యాస పోటీలను నిర్వహించగా ఇల్లందకుంట పాఠశాల నుండి ఉపన్యాస పోటీలో ఎం.రచన 9వ తరగతి విద్యార్థిని ప్రథమ స్థానం సాధించి జిల్లాకి ఎంపిక కావడం జరిగిందన్నారు. అలాగే పెన్ పేపర్ రాత పరీక్ష పోటీలో బి.రాజేష్ 9 వ తరగతి విద్యార్థి ప్రథమ స్థానం సాధించి జిల్లాకి ఎంపిక కావడం జరిగిందన్నారు. విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తస్మిన్ నజ్మీమ్, ఉపాధ్యాయులు అభినం దించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండలంలోని ఆంగ్ల ఉపాధ్యాయులు ఆర్. వేణుగోపాల చారి, సిహెచ్. వేణు, కే. సత్యం, జి. కిషన్, టి. ఉమాదేవి, ఎం. సదానంద రెడ్డి, పి. పద్మ, ఎస్. కిషన్, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

## - ఎస్ఐ ఆవుల తిరుపతి

**సూర్య, వీణవంక**




స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతమైన వాతావరణంలో, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించుకోవాలని ఎస్ఐ ఆవుల తిరుపతి ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ప్రతి ఒక్కరూ తప్పక పాటించాలని, పోలీసుల అనుమతి లేకుండా ఎవరూ ర్యాలీలు, సమావేశాలు నిర్వహించకూడదని కోరారు. సామాజిక మాధ్యమాలలో అభ్యంతరకర పోస్టులు పెట్టడం, తప్పుడు ప్రచారాలు చేయడం వంటివి చట్టరీత్యా నేరం అని, పోలింగ్ రోజున ఓటర్లు నిస్సంకోచంగా వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని పేర్కొన్నారు. ఎవరైనా ఓటర్లను బెదిరించినా, ప్రలోభాలకు గురి చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఎన్నికల సందర్భంగా అనుమానాస్పద వ్యక్తులు, వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎలక్షన్ కోడ్ దృశ్య మద్యం విక్రయించిన చట్టరీత్యా నేరమే అని, రూ. 50 వేలకు మించి డబ్బులను, అలాగే బంగారం లాంటి ఆభరణాలను కూడా తీసుకెళ్లకూడదని తెలిపారు. ఒకవేళ తీసుకెళ్లాల్సి వస్తే సంబంధిత ఆధారాలతో తీసుకెళ్లాలని తెలిపారు.



# మల్యాల ఎక్స్ రోడ్లో గల అల్ఫోర్స్ NSV ఇ-టెక్నో స్కూల్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

**సూర్య మల్యాల**



చక్కటి ఆహారం తీసుకోవడం వలన విద్యార్థులకు జ్ఞాపక శక్తి పెరుగుతుందని విజయం పట్ల విశ్వాసం వస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు గురువారం స్థానిక మల్యాల క్రాస్ రోడ్ లోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో వేడుకగా నిర్వహించినటువంటి "ఫుడ్ ఫెస్టివల్" కు ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చక్కటి ఆహారపు అలవాట్ల గురించి తెలియపరచాలని మరియు పాఠ్యాంశ ప్రణాళికలో భాగంగా ఉపాధ్యాయులు అందరూ విధిగా తప్పనిసరిగా విద్యార్థులకు చక్కటి ఆహారపు అలవాట్ల గురించి ప్రదర్శనలు నిర్వహించాలని మరియు వాటి వలన కలిగేటువంటి ఉపయోగాలను సైతం విద్యార్థులకు స్పష్టంగా తెలియజేయవలసిన అవసరం ఎంతగానో ఉందని చెప్పారు. ఈ సందర్భంగా తల్లిదండ్రు లకు తగు సూచనలు చేశారు. నేటి కాలంలో విద్యార్థులకు అవగాహన లేకపోవడం వలన జంక్ ఫుడ్ కు అలవాటు పడుతున్నారని మరియు దాని వలన వారు అనారోగ్యానికి గురవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. తప్పనిసరిగా విద్యార్థులందరూ పండ్లను తినాలని మరియు పండ్ల రసాలను సైతం తాగాలని తద్వారా వారికి నిరోధక శక్తి పెరగడమే కాకుండా ఆరోగ్యంగా ఉంటారని వారు అభిప్రాయం వ్యక్తం చేశారు. వేడుకలలో భాగంగా ప్రాంగణాన్ని వివిధ రకాల పండ్ల లాంటి వస్తువులతో చాలా చక్కగా అలంకరించి విద్యార్థులకు ఆసక్తిని పెంపొందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు & విద్యార్థులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలి

## - మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్

**సూర్య గంభీరావుపేట**



స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు హమీద్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. హమీద్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన 22 నెలల నుండి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చాక బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలు చేపట్టి ప్రతి గడపకు ఆ సంక్షేమ పథకాలు అందాయని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా తీసుకువెళ్లి ప్రచారం నిర్వహించాలన్నారు. మండల కేంద్రంలో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ప్రతి కష్టపడిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తకు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అన్నివేళలా అండగా ఉంటుందని పునరు ద్ఘాటించారు.కాంగ్రెస్ పార్టీ ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చాక మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం గృహాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ రైతు రుణమాఫీ రైతు భరోసా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు ప్రతి పల్లె పట్టణ కేంద్రాలలో ఇందిరమ్మ ఇల్లు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నడు లేనివిధంగా ప్రతి పేదవాడికి రేషన్ కార్డులు అదేవిధంగా పేదవాడు కూడా సన్న బియ్యం తినాలని ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ కార్యక్రమాలకు ముందుకు వెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# దేవస్థానంనకు 100 మీటర్ల దూరంలో వైన్ షాపులు ఏర్పాటు చేయాలని ఫిర్యాదు

**సూర్య, ఇల్లందకుంట**



అపర భద్రాద్రిగా పేరుగాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థాన సమీపంలో నూతనంగా ఏర్పాటు చేయబోతున్న వైన్ షాపులను దేవస్థాన నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేయరాదని కరీంనగర్ అబ్కారీ సూపరిండెంట్ ఆఫ్ పోలీస్‌లకు దేవస్థాన చైర్మన్ ఇంగిలే రామారావు ఫిర్యాదు చేశారు. వైన్ షాపులు దేవస్థానంకు దగ్గరగా ఉండటం వలన దైవ దర్శనానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, కొన్ని వందల సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయం యొక్క ప్రాశస్త్యం దెబ్బ తింటుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. వైన్ షాపు నిర్వాహకులు దేవస్థా నానికి 100 మీటర్ల దూరంలో ఏర్పాటు చేయాలనే నిబంధన ఉన్నప్పటికీ, నిబంధనలను తుంగలో తొక్కి వ్యాపారమే లక్ష్యంగా ఇష్టా రీతిన వైన్ షాపులను ఏర్పాటు చేస్తూ చట్ట వ్యతిరేక కార్యకలాపాలను కొనసాగిస్తు న్నారని పేర్కొన్నారు. కావున ఈ విషయంపై వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.


# ఎన్నికలు నిష్పాక్షపాతంగా నిర్వహణ ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణ పోలీస్ బాధ్యత

**- సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసిన...పోలీస్ కమీషనర్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**



గ్రామపంచాయతీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో, నిర్వహణ ప్రమాణాలకు అనుగుణంగా నిర్వహించేందుకు పి. సాయి చైతన్య, జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జిల్లా పోలీస్ అధికారులు , ఎస్ హెచ్ ఓ లతో సెట్ కాన్ఫరెన్స్ లో పాల్గొని, ఎన్నికల భద్రత , శాంతి భద్రతా చర్యలు , పర్యవేక్షణకు సంబంధించిన సూచనలు , సలహాలు పోలీస్ కమీషనర్ అధికారులకు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్రామపంచాయతీ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది అప్రమత్తతతో విధులు నిర్వహించాలని సూచించారు. జిల్లాలో ఎన్నికల నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేయాలని , ఎన్నికలలో ఓటర్లను ప్రభావితం చేయడానికి అక్రమంగా డబ్బు , మద్యం లేదా ఇతర పదార్థాలు రాకుండా చెక్‌పోస్టుల వద్ద ఇతర శాఖల సమన్వయంతో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. విజిబుల్ పోలిసింగ్ , నాకబందీలు , ఆకస్మిక తనిఖీలు నిరంతరం జరగాలని తెలిపారు. ఎస్.హెచ్.ఓలు , వీ.పీ.వోలు ప్రతి గ్రామాన్ని సందర్శించి పోలింగ్ కేంద్రాలను పరిశీలించడంతో పాటు గ్రామాల్లో పెట్రోలింగ్‌ను మరింత బలోపేతం చేయాలని సూచించారు. సమస్యాత్మక ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించాలని అన్నారు. సోషల్ మీడియాలో అనుచిత వ్యాఖ్యలు, ఇతరుల భావోద్వేగాలను దెబ్బతీసే విధమైన చర్యలపై ప్రత్యేక నిఘా ఉంచాలని పేర్కొన్నారు. ప్రతీ సిబ్బంది ముందస్తు సమాచారం సేకరించాలని, అట్టి సమాచారం ఎప్పటి కప్పుడు తమ పై అధికారులకు తెలియజేయని అన్నారు. లాడ్జీలు, గెస్ట్ హౌసులు , కమ్యూనిటీ హాలులు , ఫంక్షన్ హాలుల్లో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ, అనుమానితుల కదలికలను పర్యవేక్షించాలన్నారు. ఎన్నికలకు సంబంధించిన అంశాల్లో, రాజకీయ కార్యకలాపాల్లో పోలీస్ సిబ్బంది ఎలాంటి ప్రమేయం ఉండకూడదని హెచ్చరించారు. విధుల్లో నిర్లక్ష్యం లేదా నిబంధనల ఉల్లంఘన చోటుచేసుకుంటే శాఖాపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. గత ఎన్నికల్లో వివాదాస్పద కేసుల్లో, అలాగే ఇతర కేసుల్లో నమోదైన రౌడీషీటర్లను బైండోవర్ చేసి వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని సూచించారు. నేటి నుంచి ప్రారంభమయ్యే నామినేషన్ ప్రక్రియ సందర్భంగా నామినేషన్ కేంద్రాల వద్ద పకడ్బందీగా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నామినేషన్ సమయంలో అనవసర గుమికూడేలా అనుమతించకూడదని, వాహనాలు మరియు అనుచరుల సంఖ్య నియమాల పరిధిలో ఉండేలా చూసుకోవాలని , కేంద్రం లోపల మరియు బయట సీసీటీవీ పర్యవేక్షణ తప్పనిసరి చేయాలని స్పష్టం చేశారు. అభ్యర్థుల మధ్య ఘర్షణలు, వాగ్వాదాలు రాకుండా పోలీసులు ముందుగానే చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సెట్ కాన్ఫరెన్స్‌లో పోలీస్ కమీషనర్ గారితో పాటు అదనపు డి. సి. పి బస్వా రెడ్డి , స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్ , ఎలక్షన్స్ సెల్ ఇన్స్పెక్టర్ వీరయ్య , ఐటీ కోర్ సిబ్బంది, సెట్ కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# పోస్టు కార్డులు, ఈ-మెయిల్స్ తో సమస్యలపై అధికారుల సంఘం ఉద్యమం

**సూర్య సెంటినరీ కాలనీ**

సింగరేణి సంస్థ లో తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని నిరసిస్తూ గురువారం కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(సిఎంఓఏఐ) ఆధ్వర్యంలో పోస్టు కార్డులు, ఈ-మెయిల్స్ ఉద్యమం ప్రారంభించారు. తమ సమస్యలు విన్నవిస్తూ ముఖ్యమంత్రి కి ఈ రూపంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. గత సోమవారం నుంచి వారం రోజుల పాటు సింగరేణి వ్యాప్తంగా పలు సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా(సిఎంఓఏఐ) ఆధ్వర్యంలో అధికారులు రిలే నిరాహార దీక్షలు వాయిదా పడ్డ విషయం విదితమే. కాగా తాత్కాలికంగా రిలే నిరాహార దీక్షలు వాయిదా వేసి సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ తో చర్చలు జరిపారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టీ విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబును కలిశారు. అధికారుల వేతనాల్లో భాగమైన 2022-23,2023-24 పి.ఆర్.పి. వెంటనే చెల్లించాలని, బకాయిల చెల్లింపు లో, జరుగుతున్న అసాధారణ ఆలస్యాన్ని నిరసిస్తూ ఇతర సమస్యలపై పోస్టు కార్డులు, ఈ-మెయిల్స్ ఉద్యమం ప్రారంభించారు. సెంట్రల్ ప్రెసిడెంట్ తాళ్లపల్లి లక్ష్మీపతి గౌడ్, పెద్ది నర్సింహులు, పొనుగోటి శ్రీనివాస్,బి.మల్లేష్, కె.వెంకటేశ్వర్ రెడ్డి, పంతుల, సంజీవ్ లు, కె.మల్లేష్, పెరుమాళ్ళ శ్రీనివాస్, అంజయ్య,జక్కా రెడ్డి, శ్రీనివాస్, సిరికొండ వెంకటాచారి,నర్సి%శీ%హ్మ రావు, యస్.రమేష్, శివప్రసాద్,కోలా శ్రీనివాస్,మదన్ నాయక్, చిలుక శ్రీనివాస్ పోస్టు కార్డులు పంపించారు.

# గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికలకు నామినేషన్లు షురూ

**సూర్య గంగాధర**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా గంగాధర మండలంలో గురువారం నుండి నామినేషన్ ప్రక్రియ ప్రారంభం అయింది.మండలం లోని 33గ్రామపంచాయతీ లకు తొలి రోజు 29సర్పంచ్ అభ్యర్థి నామినేషన్లు, 32వార్డు సభ్యులుగా నామినేషన్ దాఖలు చేశారు. గ్రామాలలో ఎన్నికల వేడి మొదలైంది. ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ ఓటర్లను ప్రసన్నం చేసుకునే ప్రయత్నం కొనసాగిస్తున్నారు.

## నామినేషన్ల ప్రక్రియను తనిఖీ చేసిన రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్..

**- వెధిర సెంటర్ ను పరిశీలించిన కలెక్టర్.**

**సూర్య రామడుగు**

పల్లెల్లో సర్పంచుల పదవి కోసం గురువారం నుండి నామినేషన్ల పర్వం మొదలైంది. రామడుగు మండల కేంద్రంతో పాటు గోపాల్రావుపేట గ్రామాలలో అధికారులు స్వీకరిస్తున్న సర్పంచి పదవి నామినేషన్ల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ కే చంద్రశేఖర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వెదిరగ్రామంలో ఎన్నికల నామినేషన్ల కేంద్రమును జిల్లా కలెక్టర్ ప్రమేల సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేసి అనంతరం దరఖాస్తు ఫారాలను సరైన ధ్రువపత్రాలతో తీసుకుంటున్నారా లేదా క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నియమావళి ప్రకారం సరైన సర్పంచ్ ఎన్నికల కోసం నిలబడే అభ్యర్థులు ధ్రువపత్రాలు సమర్పిస్తున్న ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమంలో డిపిఓ జగదీశ్వర్ డిఎల్పిఓ హరికిషన్ ఎంపీడీవో రాజేశ్వరి తాసిల్దార్ రాజేశ్వరి ఎంపీ ఓ శ్రావణ్ కుమార్ ఎన్నికల గ్రామాల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక మాఫియాకు కాంగ్రెస్ మద్దతు ఇవ్వడం దారుణం

**- బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్**

**సూర్య హుజురాబాద్**

తమ స్వార్థం కోసం ఇసుక మాఫియా తనుగుల వద్ద ఉన్న చెక్ డ్యామ్ ను ధ్వంసం చేశారని బిఆర్ఎస్ ఆరోపిస్తే కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇసుక మాఫియాకు మద్దతు ఇవ్వడం దారుణమని హుజురాబాద్ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజురాబాద్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చెక్ డ్యాములు, కాలువలు, చెరువులు నిర్మించి ప్రజలకు, రైతులకు ఉపయోగపడే పనులు జరిగాయని, కానీ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ఇసుక మాఫియా రెచ్చిపోయి తమ స్వార్థం కోసం చెక్ డ్యామ్ ను కూల్చి వేశారని అన్నారు. ప్రజలకు, రైతులకు నష్టం కలిగిన విషయాన్ని మాజీ మంత్రి టి. హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తదితరులు ఆరోపిస్తే విచారణ జరిపి నిజానిజాలు తేల్చాల్సిన అధికార పార్టీ అడ్డగోలుగా ప్రజల పక్షాన నిలిచి పోరాటం చేస్తున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులపై అసత్య ఆరోపణలు చేయడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. నిజంగా రైతులపై, ప్రజలపై కాంగ్రెస్ పార్టీకి ప్రేమ ఉంటే చెక్ డ్యామ్ ధ్వంసం ఎలా జరిగిందో నిరూపణ చేయాలని, ధ్వంసం చేసిన వారిని కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అసమర్థతను ప్రశ్నిస్తున్న మాజీ మంత్రి హరీష్ రావు, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి లపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, నాయకులు అవాకులు, చివాకులు మాట్లాడుతున్నారని, ఇది విని ప్రజలు నవ్వుకుంటున్నారని అన్నారు. ప్రజల పక్షాన ప్రతిపక్షం పోరాటం చేస్తుంటే ఇసుక మాఫియాకు అండగా కాంగ్రెస్ పార్టీ నిలవడం, వారికి మద్దతుగా మాట్లాడడం దారుణమని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు రైతుల పక్షాన, ప్రజల పక్షాన ఉండాలని, ప్రజల ఆస్తులను ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్, ముక్క రమేష్, మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి. ఇమ్రాన్, నాయకులు పంజాల కుమారస్వామి, కొండ్ర నరేష్, అనిల్, పంజాల శ్రీధర్, ఎం. శ్రీనివాస్, సతీష్ గౌడ్, ఎర్ర రాజ్ కుమార్, తులసి లక్ష్మణమూర్తి, డిష్ రమేష్, దిల్ శ్రీనివాస్



# చెక్ పోస్ట్ ల వద్ద 24/7 అప్రమత్తంగా .. ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలి...

**- నర్సింగాపూర్ చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ..**

**- జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే..**

**సూర్య బోయినపల్లి..**

బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగాపూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసి చెక్ పోస్ట్ లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ఎలాంటి మద్యం,డబ్బు సరఫరా కాకుండా జిల్లాలో సరిహద్దుల్లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి పటిష్ట నిఘా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.చెక్ పోస్ట్ ల వద్ద విధులలో ఉన్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ జిల్లాలోకి వచ్చే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి అక్రమ మద్యం,డబ్బు రవాణా అడ్డుకట్ట వేయాలని చేయాలని ఆదేశించారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున తప్పనిసరిగా ప్రతి ఒక్కరు ఎన్నికల నిబంధనలు పాటించాలని,తనిఖీల్లో సరైన ఆధారాలు లేకుండా 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్లినట్లయితే సీజ్ చేయాలని,అత్యవసర వైద్యం, కళాశాల ఫీజులు,వ్యాపారం,పెళ్లిళ్లు,ఇతర అవసరాలకు డబ్బులను తీసుకెళ్తున్న వారు సరైన పత్రాలతో డబ్బులు తీసుకెళ్లాలని సూచించారు.నగదుకు సంబంధించిన తగిన ఆధారాలు, ధ్రువపత్రాలను వెంటే ఉంచుకోవడం ఉత్తమమని,ఎన్నికల నియమావళిని అందరూ పాటిస్తూ వాహనాల తనిఖీలకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఎస్పీ వెంట వేములవాడ రూరల్ సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

# సర్పంచ్ ఆరు వార్డులకు ఐదు నామినేషన్లు

**సూర్య కోరుట్ల రూరల్**

మండలంలోని గ్రామంలో పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికల కార్యాలయంలో మొదటి రోజు ఆరు సర్పంచ్‌ఆ కు రు ,వార్డ సభ్యులు కునామినేషన్ లను వేశారని ఎన్నికల అధికారి తెలిపారు.

## మీడియా సెంటర్ ను ప్రారంభించిన కలెక్టర్

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం(కలెక్టరేట్)లోని రూమ్ నెం.30లో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎం.సీ.ఎం.సీ)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి గురువారం ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎంసిఎంసి విధుల నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, సకాలంలో ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులు మంజూరు చేయాలని సూచించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను గమనిస్తూ ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి అతిక్రమించిన పోస్టులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీ.పీ.ఓ శ్రీనివాస్ రావు, కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించాలి

**- విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన అదనపు కలెక్టర్**
**- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి**

**సూర్య, సారంగాపూర్**

విద్యార్థులకు నాణ్యమైన పౌష్టికాహారం అందించుటకు అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత అన్నారు.గురువారం సారంగాపూర్ మండలం అర్పపల్లి గ్రామంలో జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలను, కోనాపూర్, అర్పపల్లి, ధర్మనాయక్ తండా, రంగపేట, నాగనూరు, లచ్చక్క పేట గ్రామాల్లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. అర్పపెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మధ్యాహ్న భోజనం చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి విద్యా బోధన, వసతి సౌకర్యాలపై అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని, పిల్లలతోపాటు ఉపాధ్యాయులు కూడా కలిసి భోజనం చేయాలని తెలిపారు. కచ్చితంగా మెనూ ప్రకారం భోజనాన్ని అందిస్తూ రిజిస్టర్ నమోదు చేస్తూ చేస్తున్నారా లేదా రిజిస్టర్లను పరిశీలించారు. రోజువారి భోజనం బాగుందా లేదా అని విద్యార్థులను అడిగి



తెలుసుకున్నారు. అదే విధంగా విద్యార్థులందరూ మంచిగా చదువుకొని పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.పాఠశాల చదివే పిల్లల పట్ల మనం బాధ్యతతో ఉండాలని చదువులో వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఆమె ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలకు రాని విద్యార్థుల వివరాల, తగిన కారణాలు ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని తెలిపారు.పాఠశాలకు సరిగ్గా హాజరు కాని విద్యార్థిని పచునూరి అక్షిత ఇంటికి అదనపు కలెక్టర్ ప్రత్యక్షంగా వెళ్లి బడికి రాకపోవడానికి గల కారణాలు తెలుసుకొని ఆమెకి కౌన్సెలింగ్ ఇచ్చి అక్షిత ను ప్రతిరోజు బడికి పంపాలని తల్లిదండ్రులకు సూచించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్లో నమోదు చేయాలని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా జరగాలని రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో సన్నదొడ్డు రకం దాన్యం 17% తేమ ఉన్న కొనాల్సిందేనని స్పష్టం చేశారు రైతుల నుండి కొనుగోలు చేసిన ధాన్యాన్ని రెండు రోజుల్లో గా రైతుల ఖాతాల్లో నగదు జమ అయ్యేవిధంగా సెంటర్ నిర్వాహకులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సారంగాపూర్ తహసిల్దార్ వహీదుద్దీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, రెవెన్యూ పరిశీలకులు వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాదుల పట్ల ఎమ్మెల్యే తీరును ఖండించిన గుజ్జుల


**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



ఎన్నికలకు ముందు ఒకమాట..ఎన్నికల్లో గెలిచిన తర్వాత మరోమాట మాట్లాడటం విడ్డూరంగా ఉందని పెద్దపల్లి బిజెపి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాకేంద్రంలోనే జిల్లా న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ సభ్యులు గుజ్జులను కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల్లో గెలవడానికి ప్రజలకు లేనిపోని ఆశలను చూపించి, గెలిచిన అనంతరం విస్మరించడం ఏంటని ప్రశ్నించారు. ప్రజాజీవితంలో ఉన్నవారు ఇతరుల పట్ల మర్యాదను కలిగి ఉండాలని, పదవులు శాశ్వతం కాదని హితవు పలికారు. న్యాయవాదుల పట్ల ఎమ్మెల్యే విజయరమణారావు వైఖరిని ఆయన తీవ్రంగా ఖండించారు. జిల్లా కేంద్రంలోనే న్యాయస్థానాన్ని ఏర్పాటు చేయాలని విజయరమణారావుకు సూచించారు. న్యాయవాదులకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని, ఆందోళనలు తీవ్రతరం కాకముందే అందరికీ అందుబాటులో ఉండేలా కోర్టు ప్రాంగణాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. గుజ్జులను కలిసిన వారిలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోటగిరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ఠాకూర్ అజయ్ క్రాంతి సింగ్, సభ్యులు మామిడిపల్లి శరత్, ఠాకూర్ క్రిష్ణ క్రాంతి సింగ్, రమేష్ గౌడ్, సొన్నాయిల ఒకం అశోక్, ఆసరి రమేష్, మౌటం శ్రీనివాస్, పుట్ట శ్రీకాంత్ ఉన్నారు.

## రామడుగు మండలంలో సర్పంచుల నామినేషన్లు 27

**సూర్య, రామడుగు**



రామడుగు మండలంలో 23 గ్రామాలలో సర్పంచుల ఎన్నిక కోసం గురువారం నామినేషన్ల పర్వం మొదలైంది. 23 గ్రామాలకు మొత్తం 27 దరఖాస్తులు వచ్చాయి. గ్రామాల వారిగా కొరుటపల్లి 4 మోతే 2 గోపాల రావుపేట 4 గుండి 2 వన్నారం 1 వెంకట్రావుపల్లి 1 తిరుమలాపూర్ 1 చిప్పకుర్తి 1 షానగర్ 3 పందికుంటపల్లి1 కిష్టాపూర్1 రంగసాయిపల్లి 1 దత్తోజీ దత్తోజీపల్లి2 వేదిరా1 వెలిచాల 2 దరఖాస్తులు అలాగే వార్డు సభ్యుల కోసం 23 గ్రామాలకు గాను కేవలం 12 మాత్రమే దరఖాస్తు వచ్చాయని ఎంపీడీవో రాజేశ్వరితెలిపారు.

## ప్రపంచ పారిశ్రామికరంగానికి ఆత్మనిర్భర్ భారత్ దిక్సూచి

**-బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి**

**సూర్య, పెద్దపల్లి ప్రతినిధి**



ప్రపంచ పారిశ్రామిక రంగానికి ఆత్మనిర్భర్ భారత్ దిక్సూచిలా నిలిచిందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవరెడ్డి అన్నారు. ప్రధాని నరేంద్రమోదీ నిర్వహిస్తున్న మన్ కీ బాత్, ఆత్మనిర్భర్ భారత్ కార్యశాల గురువారం జిల్లాకేంద్రంలోని సిరిఫంక్షన్ హాల్లో చేపట్టారు. ఈ సందర్భంగా ఆత్మనిర్భర్ భారత్ జిల్లా కన్వీనర్ నల్ల మనోహర్ రెడ్డి, మన్ కి బాత్ జిల్లా కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమారుతో కలిసి సంజీవరెడ్డి మాట్లాడుతూ, వ్యవసాయ వివిధ మౌలికరంగాలలో దేశ అగ్రగామిగా నిలవడంలో మోదీ తీసుకుంటున్న సమర్థ నిర్ణయాలే కారణమని తెలిపారు. స్వదేశీ వస్తువులను వాడాలనే సంకల్పంతో ప్రధాని ఇచ్చిన సూచనలను ప్రతి ఇంటికి చేరవేయాలని, సబ్ కా సాత్ సబ్ కా వికాస్ సంకల్పంతో బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందని వివరించారు. రాబోయే స్థానిక ఎన్నికల కోసం కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని, బిజెపి బలపరిచిన అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నికయ్యే విధంగా కృషి చేయాలని, వారి విజయానికి అహర్నిశలు పనిచేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు చల్లా నారాయణరెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి కోమల మహేష్, ఉపాధ్యక్షులు సౌదారి మహేందర్, ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్, మచ్చగిరి రాము, కొండా సత్య ప్రకాష్, మద్దా విశ్వాస్, యంసాని వేణు, పిడుగు కృష్ణ, అపర్ణ, కొండపర్తి సంజీవ్, తదితరులు పాల్గొన్నారు.

## పైల్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవాలి

**సూర్య, హుజురాబాద్**



ప్రజలు పైల్స్ వ్యాధి పట్ల అవగాహన పెంచుకోవాలని కూరపాటి ఆస్పత్రుల చైర్మన్ డాక్టర్ కూరపాటి రమేష్ అన్నారు. గురువారం ప్రపంచ పైల్స్ దినోత్సవం పురస్కరించుకొని హుజురాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ కు పైల్స్ వ్యాధి పట్ల అవగాహన కల్పించారు. పైల్స్ వ్యాధి పట్ల అవగాహన కోసం ర్యాలీ నిర్వహించి అనంతరం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆహారపు అలవాట్ల మూలంగా మలబద్ధకం ఏర్పడుతుందని, అనంతరం పైల్స్ ఏర్పడతాయని అన్నారు. పైల్స్ వ్యాధి వచ్చినవారు నిర్భయంగా, నిస్సంకోచంగా డాక్టర్లను సంప్రదించాలని, సిగ్గు, బిడియంతో తమ బాధను చెప్పుకోకపోవడం వల్ల అవి పెరిగి ఇబ్బందికరమైన పరిస్థితి వస్తుందని అన్నారు. అందువల్ల పైల్స్ వ్యాధి ఉన్న ఎవరైనా వైద్యుని సలహా మేరకు మందులు వాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నాయకులు డాక్టర్ రామలింగా రెడ్డి, క్యాస ఉపేందర్, ఆడెపు సూర్యం, వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు హరి ప్రసాద్, సభ్యులు వేల్పుల రత్నం, ఈశ్వర్ రెడ్డి, మార్త రవి, సతీష్, సారయ్య, శ్రీనివాస్, దేవిక తదితరులు పాల్గొన్నారు.

## మొదటిరోజు నిరాశ జనకంగా నామినేషన్స్

**- సర్పంచులు ఎనిమిది వార్డ్ మెంబర్లు రెండు నామినేషన్స్ మాత్రమే**

**సూర్య, ముత్తారం**



మొదటి రోజు నిరాశ జనకంగా నామినేషన్స్. మండలంలో సర్పంచుల నామినేషన్స్ ఎనిమిది, వార్డు మెంబర్లు రెండు నామినేషన్లు దాఖలు అయినట్టు ఎంపీడీవో సురేష్ తెలిపారు. స్థానిక సంస్థల ఎలక్షన్స్ ఎప్పుడు ఎప్పుడు అని ఎదురు చూస్తూ ఉంటే ఎట్టకేలకు స్థానిక సంస్థల ఎలక్షన్స్ సర్పంచుల ఎలక్షన్స్ ఘట్టం మొదలవడంతో మొదటి రోజు నామినేషన్స్ నిరాశ జనకంగా సర్పంచులు ఎనిమిది, వార్డు మెంబర్లు రెండు నామినేషన్లు మాత్రమే దాఖలవడం నిరాశ జనకానికి నిదర్శనమని ముత్తారం మండలంలో పలువురు చర్చించుకుంటున్నారు. హరిపురంలో ఒకటి, ఖమ్మంపల్లిలో రెండు, ఇప్పలపల్లిలో ఒకటి, సీతంపేటలో ఒకటి, అత్యధికంగా ఓడేడు గ్రామంలో మూడు సర్పంచుల నామినేషన్స్ దాఖలు చేశారు. వార్డ్ మెంబర్లుగా హరిపురం గ్రామంలో మాత్రమే ఒకటో వార్డులో ఒకటి, నాలుగో వార్డులో ఒకటి నామినేషన్లు దాఖలు అవడం జరిగింది.

## ఖానాపూర్ సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన సంగెం అరుణ

**సూర్య, మంథని**



మంథని మండలంలో మొదటి విడత స్థానిక సంస్థల ఎన్నికలకు నవంబర్ 27న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. మండలంలో నామినేషన్లు ప్రారంభమైన తొలి రోజు ఖానాపూర్ (ఎస్సీ మహిళ) గ్రామ పంచాయతీ నామినేషన్ల క్లస్టర్ కేంద్రమైన ఎక్లాస్ పూర్ లో సంగెం అరుణ గట్టయ్య సర్పంచ్ అభ్యర్థిగా తన మద్దతుదారులతో వచ్చి నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. సర్పంచ్ ఎన్నికల్లో ఖానాపూర్ గ్రామం నుంచి సర్పంచ్ గా విజయం సాధిస్తానని అరుణ ఆశాభావం వ్యక్తం చేశారు. ఖానాపూర్ లో 8 వార్డులు ఉండగా 2 పోలింగ్ స్టేషన్ లు ఏర్పాటు చేయనున్నారు. ఇక్కడ మొత్తం 752 ఓటర్లు ఉండగా, పురుష ఓటర్లు 372, మహిళా ఓటర్లు 380 మంది ఉన్నారు. డిసెంబర్ 11న ఎన్నికలు జరగనున్నాయి. అదే రోజు ఎన్నికల ఫలితాలు, ఉప సర్పంచ్ ఎన్నిక జరగనుంది.

## సుందరీకరణకు మరిన్ని నిధులు

**- వి. ప్రణవ్ బాబు**

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని మామిండ్లవాడ శివారులో ఉన్న మోడల్ చెరువు, గంగనకుంట సుందరీకరణకు ప్రభుత్వం ద్వారా మరిన్ని నిధులు మంజూరు చేయిస్తానని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. గురువారం హుజురాబాద్ పట్టణ శివారులో మోడల్ చెరువు సుందరీకరణ పనులను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడల్ చెరువు సుందరీకరణలో భాగంగా నూతనంగా నిర్మిస్తున్నటువంటి చిల్డ్రన్ పార్క్, వాకింగ్ ట్రాక్ పనుల్లో నాణ్యత పాటించాలని అన్నారు. విశాల విస్తీర్ణం కలిగిన చెరువు ఇన్ని రోజులు అభివృద్ధికి నోచుకోలేదని, గొప్పగా పరిపాలించామని చెప్పిన నాయకులు ఎందుకు నిర్లక్ష్యం వహించారో వారికే తెలవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే హుజురాబాద్ పట్టణానికి సంబంధించి అభివృద్ధి కొరకు 15 కోట్ల నిధులు మంజూరు చేశామని, దాంట్లో భాగంగా పిల్లలకు ఆడుకోవడానికి, ఆహ్లాదానికి నిధులు కేటాయించామని, చెరువుకు రావడానికి ఇబ్బందిగా ఉన్న పిచ్చి మొక్కలు సైతం గత పాలకులు తొలగించే సమయం లేదా అని ప్రశ్నించారు...? మోడల్ చెరువుతో పాటు గంగనకుంట ను కూడా అభివృద్ధి చేస్తామని, హుజురాబాద్ పట్టణాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని అన్నారు. గత పాలకులకు బురద చల్లే రాజకీయం తప్ప అభివృద్ధి పై ధ్యాస లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పంచాయతీ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

పెద్దపల్లి జిల్లాలో మూడు విడతల్లో పంచాయతీ ఎన్నికల పకడ్బందీగా నిర్వహించేందుకు పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జడ్పీ సీఈఓ నరేందర్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పంచాయతీ ఎన్నికల నిర్వహణపై జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్యతో కలిసి పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ పెద్దపల్లి జిల్లా పరిధిలో 263 గ్రామ పంచాయతీ సర్పంచ్, 263 ఉప సర్పంచ్, 2432 వార్డు సభ్యుల ఎన్నిక 3 విడ తల్లో నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొదటి విడత డిసెంబర్ 11న 99 గ్రామాలు, 896 వార్డులకు, రెండవ విడత డిసెంబర్ 14న 73 గ్రామాలు, 684 వార్డులకు, మూడవ విడత డిసెంబర్ 17న 91 గ్రామాలు, 852 వార్డులకు ఎన్నికల జరుగుతాయని అన్నారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పోలింగ్, కౌంటింగ్ ఒకే రోజు జరుగుతాయని, ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు పోలింగ్ జరుగు తుందని, మధ్యాహ్నం 2 గంటల తర్వాత అక్కడే కౌంటింగ్ నిర్వహిస్తామని, కౌంటింగ్ ముగిసిన తర్వాత అదే రోజు వార్డు మెంబర్ల ద్వారా ఉప సర్పంచ్ ఎన్నికలు జరుగుతుందని తెలిపారు. మొదటి విడత పంచాయతీలకు నవంబర్ 27న, రెండో విడత పంచాయతీలకు నవంబర్ 30న, మూడో విడత పంచాయతీలకు డిసెంబర్ 3న నోటిఫికేషన్ విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచి 3 రోజుల పాటు నామినేషన్లకు,తర్వాతి రోజు నామినేషన్ల పరిశీలన, చెల్లుబాటైన నామి నేషన్ల ప్రకటన ఉంటుందని, తర్వాత జాబితాపై అప్పీల్స్ స్వీకరించి వాటిని పరిష్కరిస్తామని



అన్నారు. నామినేషన్ల ఉపసంహరణ మొదటి విడత పంచాయతీలకు డిసెంబర్ 3, రెండో విడత పంచాయతీలకు డిసెంబర్ 6, మూడో విడత పంచాయతీలో డిసెంబర్ 9 మధ్యాహ్నం 3 గంటల వరకు సమయం ఉంటుందని, అదే రోజున పోటీ చేసే అభ్యర్థుల తుది జాబితా ప్రకటించడం జరుగుతుందని అన్నారు.5 వేల జనాభా కంటే ఎక్కువ ఉన్న గ్రామ పంచాయతీ ఎన్నికలలో సర్పంచ్ పోటీ చేసే అభ్యర్థులు 2 లక్షల 50 వేల రూపాయలు, వార్డు మెంబర్ 50వేల రూపాయలు, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామాల్లో పోటీ చేసే సర్పంచ్ అభ్యర్థులు లక్ష 50 వేల రూపాయలు, వార్డు మెంబర్ 30 వేల రూపాయలు గరిష్టంగా ప్రచార నిమిత్తం ఖర్చు చేసే వీలు ఉందని ఆయన తెలిపారు.జనరల్ కేటగిరి సర్పంచ్ అభ్యర్థి రెండు వేల రూపాయలు వార్డు మెంబర్ అభ్యర్థి 500 రూపాయలు, బీసీ ఎస్సీ ఎస్టీ రిజర్వ్ స్థానాలలో సర్పంచ్ అభ్యర్థి వెయ్యి రూపాయలు, వార్డ్ మెంబర్ అభ్యర్థి 250 రూపాయలు డిపాజిట్ చెల్లించాల్సి ఉంటుందని అన్నారు.ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం జిల్లాలోని గ్రామ పంచాయతీలు, వార్డుల రిజర్వేషన్ ఖరారు చేసామని అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ పదవి కోసం 3 ఎస్టి (మహిళలు1,జనరల్ 2) ,54 ఎస్సీ (మహిళలు 24,జనరల్ 30), 69 బీసి (మహిళలు30, జనరల్ 39,134 ఓపెన్ క్యాటగిరి (మహిళలు65, జనరల్ 69 రిజర్వేషన్ కేటాయించడం జరిగిందని అన్నారు.పెద్దపల్లి జిల్లాలో పంచాయతీ ఎన్నికల్లో మొత్తం 4లక్షల 4 వేల 181 మంది ప్రజలు తమ ఓటు హక్కు వినియోగించుకుంటారని, 274 పోలింగ్ లొకేష న్ లలో 2432 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నామని అన్నారు.పంచాయతీ ఎన్నికల నిర్వహణకు జిల్లాలో 85 రిటర్నింగ్ అధికారులు, పోలింగ్ అధికారులు, ఇతర పోలింగ్ అధికా రులు కలిపి 3804 సిబ్బందిని నియమించామని అన్నారు.సమస్యాత్మక ప్రాంతాలలో గుర్తించిన 1099 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేశామని తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో జిల్లా సరిహద్దుల్లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశామని తెలిపారు.ఎన్నికల షెడ్యూల్ ప్రకటిం చిన వెంటనే జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని, పంచాయతీ ఎన్నికలు ముగిసే వరకు ఎంసిసి కోడ్ ఉంటుందని తెలిపారు. ఎన్నికల ప్రచార ఖర్చులను నమోదు చేసేందుకు ధరల లిస్టు సిద్ధం చేశామని అన్నారు. ఎన్నికల ప్రచా రంలో వీడియోలు వినియోగించాలంటే ముందు గా ఎం.సి.ఎం.సి అనుమతి తీసుకోవాలని అన్నారు.ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించే దుకు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అభ్యర్థులు, జర్నలిస్టులు, పాత్రికేయులు, వివిధ వర్గాల ప్రజలు తమ సంపూర్ణ సహకారం అం దించాలని జడ్పీ సీఈఓ కోరారు.ఈ సమావే శంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'ఖని' చౌరస్తాలో హరీష్ రావు దిష్టిబొమ్మ దగ్ధం

**సూర్య-గోదావరిఖని**

రామగుండం లో ఏర్పాటు కాబోయే పవర్ ప్రాజెక్టులపై మాజీ మంత్రి హరీష్ రావు లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే విధంగా మాట్లాడడాన్ని పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం ఇక్కడికి కాంగ్రెస్ పార్టీ శ్రేణు లు హరీష్ రావు దిష్టిబొమ్మను స్థానిక ప్రధాన చౌరస్తాలో దగ్ధం చేశారు. కోదండ రామాలయం చైర్మన్ గట్ల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ఆధ్వ ర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొని మాట్లాడారు. రామగుండం నియోజకవర్గంలో అభివృద్ధిని అడ్డుకుంది గత బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం, ఆ పార్టీ పెద్దలేనని, ఇప్పుడు అభివృద్ధి జరుగుతుంటే ఓర్వలేక ఆరోపణలు చేయడం గర్హనీయమని అన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో రామగుండంలో ఒక్క భారీ ప్రాజెక్ట్ కు వారు అధికారంలో ఉన్న సమయంలో అనుమతులు ఇవ్వలేదని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం భారీ ప్రాజెక్టులో ఏర్పాటుకు ముందుకు రావడా నికి జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. రామ గుండం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం, ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ పని చేస్తున్నారని, కొత్త ప్రాజెక్టు వల్ల యువతకు



ఉపాధి అవకాశాలు దొరకడమే కాకుండా, చిరు వ్యాపారస్తులకు కూడా అవకాశాలు లభిస్తాయని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాం లో ఓసీపీ-5 గనికి అనుమతిలిచ్చి గోదావరిఖని ని బొందల గడ్డగా మార్చారని, సుందిల్ల బ్యారేజ్ కు ఎలాంటి కరకట్టలు నిర్మించకపోవడం వల్ల వానాకాలంలో అనేక నివాస ప్రాంతాలను వరద ల్లో మునిగిపోతున్నాయని అన్నారు. అదేవిధంగా జిల్లా కేంద్రం కావాల్సిన రామగుండం మున్సిపల్ కార్పోరేషన్ గొంతు కోశారని, తెలంగాణ విభజన ప్రక్రియలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఎన్టీపీసీ కి రావాల్సిన 4,000 మెగావాట్ల ప్రాజెక్టును, ఇక్కడి నుండి దామరచర్లకు తరలించేందుకు విఫల ప్రయత్నం చేసి, కుదరక పోతే ఫేజ్-2లో భాగం గా రావాల్సిన 3x800 ప్రాజెక్ట్ మాకు అక్కరలే దని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసిన నీచమైన చరిత్ర హరీష్ రావు ది, ఆయన పార్టీ బీఆర్ఎస్ ది అని విమర్శించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సమయంలో అప్పటి ముఖ్య మంత్రి కిరణ్ కుమార్ రెడ్డి 62.5మెగా వాట్ల జెన్కో థర్మల్ పవర్ ప్రాజెక్ట్ స్థానంలో 660x2 సూపర్ క్రిటికల్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ప్రకటిస్తే తర్వాత అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభు త్వం ఆ ప్రాజెక్టును యాదాద్రికి తరలించుకు పోయి తీవ్ర నష్టం చేసిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటకు కట్టుబడి ప్రభుత్వాన్ని ఒప్పించి మొన్నటి కాబినెట్ సమావేశంలో పవర్ ప్రాజెక్టు నిర్మాణానికి అను మతి తీసుకువచ్చారని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు, ఆ పార్టీ స్థానిక నాయకులు అభివృద్ధిపై విషం కక్కడం ఇప్పటికైనా మానుకోవాలని హిత వు పలికారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహంకాళి స్వామి,బొంతల రాజేష్,దీటి బాలరాజు,పాతపల్లి ఎల్లయ్య, ఎండీ. ముస్తఫా,దాతు శ్రీనివాస్,చెరుకు బుచ్చి రెడ్డి, బొమ్మక రాజేష్,తిప్పారపు శ్రీనివాస్, సింహా చలం, ధూళికట్ట సతీష్, కొప్పుల శంకర్, సన్నీ, గద్దం శ్రీనివాస్,నజీమొద్దీన్,కౌటం సతీష్, నజీమ్, కుడిదెల శివ, విజయ్,ఉదయ్ రాజ్ తదితరులతో పాటు అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## రెడ్డిపల్లిలో బెల్ట్ షాపుపై దాడి

**- రూ. 8,760 విలువైన అక్రమ మద్యం సీజ్...!**

**సూర్య వీణవంక**

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న ఒక బెల్ట్ షాపుపై అధికారులు దాడి చేశారు. గ్రామానికి చెందిన సుమన్ అనే వ్యక్తి ఈ షాపును నిర్వహిస్తున్నాడు. ఈ దాడిలో సుమన్ అక్ర మంగా నిల్వ ఉంచిన రూ. 8,760 విలువ కలిగిన మద్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అక్రమ మద్యం నిల్వ, విక్రయం పై సుమన్‌పై కేసు నమోదు చేయడం జరిగింది.



## రైతులు ప్రభుత్వ మద్దతు ధరను సద్వినియోగం చేసుకోవాలి

**- వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన పిఏసిఎస్ సీఈవో**

**సూర్య మంథని**



ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొను గోలు కేంద్రాల్లో ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధరను పొందాలని సహకార సంఘం కార్యదర్శి మామి దాల అశోక్ కుమార్ రైతులకు సూచించారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధి మండలంలోని ఖాన్ సాయి పేట్ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సంఘ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ ఆదేశాల మేరకు సహకార సంఘం కార్యదర్శి అశోక్ కుమార్ సంఘ డైరెక్టర్లు, రైతులు, హమలిలు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సహకార సంఘం కార్యదర్శి అశోక్ కుమార్ మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యానికి మద్దతు ధర రూ.2389, సాధా రణ రకానికి రూ.2369 ధర, సన్న రకానికి క్వింటాల్‌కు అదనంగా రూ.500 బోనస్ బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని అన్నారు. 17శాతం తేమ కలిగిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసి వెంట వెంటనే రైస్ మిల్లు లకు తరలించాలని అన్నారు. ధాన్యం కేంద్రంలో ఎప్పటికప్పుడు రికార్డులు నిర్వహించాలని, రైతుల నుంచి పట్టాదారు పాసు పుస్తకం, ఆదార్, బ్యాంకు ఆకౌంట్ జిరాక్స్ ప్రతులు తీసుకొని ధాన్యం వివరాలు ట్యాబ్‌లో నమోదు చేయాలని ట్యాబ్ ఆపరేటర్లు, ఇంచార్జీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ పెద్దిరాజు ప్రభాకర్, నాయకులు కుదుదుల కోట య్య, మహాదేవ్, సంఘ సిబ్బంది, రైతులు, హమలిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## స్వతంత్రోద్యమంలో జాతిని జాగృతం చేసిన గీతం వందేమాతరం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



వందేమాతరం ఆలపించి 150 యేళ్ళు పూర్తయిన సందర్భంగా 150 మంది విద్యార్థు లతో గీతాన్ని ఆలపించారు. వందేమాతర కార్యక్రమ అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిజెపి మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవరెడ్డి హాజరై మాట్లాడుతూ, 1875లో బంకించంద్ర ఛటర్జీ వందేమాతర గీతాన్ని రచించారని తెలిపారు. భారత స్వాతంత్ర్య పోరాటానికి హృదయ స్పందన గా, ప్రజలను ఐక్యంగా నిలబెట్టిన శక్తివంతమైన జాతీయ నినాదంగా ఈ గీతం నిలిచిందని గుర్తు చేశారు. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా దేశవ్యా ప్తంగా జరిగిన నిరసనల్లో వందేమాతరం నినాదం గర్జించిందన్న వారు, ఈ నినాదం స్ఫూర్తితో విద్యార్థులు, యువకులు, మహిళలు, రైతులు అందరూ వీధుల్లో ఆందోళనలు చేశారన్నారు. జాతీయవాదం, జాతి సమైక్యత, బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో ఈ నినాదం ప్రజలను విశేషం గా ఉత్తేజితులను చేసిందని వివరించారు. స్వదేశీ ఉద్యమంలో వందేమా తరం ప్రముఖ నినాదంగా మారిందన్నారు. బాలగంగాధర తిలక్, లాలా లజపతిరాయ్, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ వంటి యోధులకు ఈ నినాదం స్ఫూర్తిదాయకంగా నిలిచిందని తెలిపారు. స్వాతంత్ర్య సమరయో ధుల యుద్ధ నినాదమైపోయిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నాయ కులు నల్లా మనోహరరెడ్డి, శిలారపు పర్వతాలు, సోమారపు లావణ్య, కోమల్ల మహేష్ తంగేడ రాజేశ్వరరావు, పోల్సాని సంపత్ రావు, కాసిపేట శివాజీ, మహేందర్ యాదవ్, పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్, కారంగుల శ్రీనివాస్, చిలువేరు సంపత్, వొల్లె తిరుపతి, ఈర్ల శంకర్, మేకల శ్రీని వాస్, కావేటి రాజగోపాల్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, సురేందర్, ముంజ రాజేందర్, గాదాసి సతీష్, సాయికుమార్, బండి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## శంకరపట్నం మండల జీపీఏ నూతన కమిటీ ఏర్పాటు

**సూర్య శంకరపట్నం**




శంకరపట్నం మండలం గ్రామపాలనాధికారుల (జీపీఓ) నూతన కమిటీ ఎన్నికలు గురువారం నిర్వహించగా, కీలక పదవులకు ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎంపికయ్యా రు. కేశవపట్నం జీపీఓ ఎండి. జాఫర్ అధ్యక్షుడిగా, ఆముదాలపల్లి జీపీఓ టి. రామారావు ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించారు. కాచా పూర్‌కు చెందిన కె.నరేష్ ఉపాధ్యక్షుడిగా, మొలంగూర్ జీపీఓ కె. శ్రీనివాస్ కోశాధికారిగా, రాజాపూర్ జీపీఓ బి. భాస్కర్ ఆర్గనైజర్‌గా ఎంపికయ్యారు. సభ్యులుగా మొలంగూర్-II డి. సంపతయ్య, మెట్‌పల్లి-I యస్. సారయ్య, గద్దపాక ఎ.తిరుపతి,యెరడపల్లి జె.స్వామి, యన్.రాజు ఎన్నికయ్యారు.

# ర్యాగింగ్ వల్ల భవిష్యత్తు నాశనం

## - గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాల అలవాటు వద్దు - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య, జగిత్యాల**

ప్రభుత్వం కల్పించిన ఉన్నత విద్య అవకాశాలను అందిపుచ్చుకొని క్రమశిక్షణతో చదివి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ వైద్య విద్యార్థులకు సూచించారు. జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ వైద్య కళాశాల విద్యార్థులకు ర్యాగింగ్, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన సదస్సును జగిత్యాల టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరై విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు ర్యాగింగ్ వంటి చట్ట విరుద్ధ చర్యలకు ఎట్టి పరిస్థితుల్లోనూ పాల్పడకూడదని, అలాంటి ఘటనలు జరిగితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. స్నేహపూర్వక వాతావరణంలో చదువుకోవాలని, సీనియర్లు జూనియర్లను ప్రోత్సహించి మార్గనిర్దేశనం చేయాలని, భయపెట్టడం వంటి చర్యలు చేయకూడదని అన్నారు.ర్యాగింగ్ వల్ల బాధితుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం పడుతుందని, గతంలో ర్యాగింగ్ కారణంగా అనేక మంది విద్యార్థులు తమ భవిష్యత్తును కోల్పోయిన సంఘటనలు ఉన్నాయని గుర్తుచేశారు. ర్యాగింగ్ నిరోధక చట్టం ప్రకారం ర్యాగింగ్ లో పాల్గొనే విద్యార్థులపై క్రిమినల్ కేసులు, జైలు శిక్ష, కాలేజీ నుండి బహిష్కరణ, స్కాలర్షిప్ రద్దు, భవిష్యత్తులో ఉద్యోగ అవకాశాలు కోల్పోవడం వంటి తీవ్ర శిక్షలు ఉంటాయని ఎస్పీ వివరించారు.కళాశాల ప్రాంగణం సురక్షితంగా ఉండేందుకు ప్రతి విద్యార్థి సహకరించాలని, ర్యాగింగ్ ను పూర్తిగా నిర్మూలించేందుకు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ఎవరైనా ర్యాగింగ్ బాధితులుగా మారితే 100 నంబర్‌కు లేదా సమీప పోలీస్ స్టేషన్‌కు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా కళాశాలల్లో యాంటీ–ర్యాగింగ్ కమిటీ లను బలపరచాలని అధ్యాపకులకు సూచించారు. గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తాయని, ఇటువంటి వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎస్పీ సూచించారు. మత్తు పదార్థాలకు సంబంధించిన సమాచారం అందించినా పోలీస్ శాఖ వెంటనే చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ సందర్భంగా ఎస్పీ యాంటీ ర్యాగింగ్ పోస్టర్లను ఆవిష్కరించి, విద్యార్థులతో యాంటీ–ర్యాగింగ్ ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘు చందర్, టౌన్ ఇన్స్పెక్టర్ కరుణాకర్, కళాశాల ప్రిన్సిపల్ సునీల్ కుమార్, హెచ్ ఓ డి ఖాద్రి, అధ్యాపకులు, 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.








# అసత్యపు ఆరోపణలకు పెట్టింది పేరు బిఆర్ఎస్ పార్టీ

## - చెక్ డ్యామ్‌ల నిర్మాణంపై విజిలెన్స్ విచారణ జరిపించాలి

## - టీపీసీసీ ఎలక్షన్ కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు కాచే శశిభూషణ్

**సూర్య, మంథని**

అసత్యపు ఆరోపణలకు మారుపేరు బీఆర్ఎస్ నాయకులని టి.పి.సి.సి ఎన్నికల కమిషన్ కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు, న్యాయవాది శశిభూషణ్ కాచే మండిపడ్డారు. గురువారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో మానేరుపై నాణ్యత లేకుండా నిర్మించిన చెక్ డ్యాంలు కూలిపోవడంపై మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు బాధ్యత వహించాలని ఆయన డిమాండ్ చేశారు. గుంపుల వద్ద మానేరు నదిపై నిర్మించిన చెక్ డ్యాం నాణ్యత లోపంతో కూలిపోతే బాంబులతో పేల్చి వేశారని బీఆర్ఎస్ నాయకులు అనడం హాస్యస్పదమని, వారు అసత్యపు ఆరోపణలు మానుకోవాలని సూచించారు. గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టులో మేడిగడ్డ బ్యారేజ్



కుంగిపోతే బాంబులతో పేల్చారని అప్పుడు అసత్యపు ఆరోపణలు చేస్తూ తెలంగాణ, మహారాష్ట్ర పోలీస్ స్టేషన్లో ఫిర్యాదులు ఇచ్చారని గుర్తుచేశారు. మానేరు పై దాదాపు రూ. 300 కోట్లతో నిర్మించిన చెక్ డ్యాంలు గాలికి కూలిపోయి వరదల్లో కొట్టుకుపోయాయని ఆయన పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో సంఘటన జరిగితే కుంగిపోవడం, ప్రస్తుత ప్రభుత్వంలో సంఘటన జరిగితే పేల్చివేయడం అనడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో ఓడేడు మానేరుపై నిర్మించిన బ్రిడ్జి గాలివానికి కొట్టుకుపోయింది నిజం కాదా అని బీఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. మాజీ నీటి పారుదల శాఖ మంత్రి హరీష్ రావు స్వీయ పర్యవేక్షణలో నిర్మించిన కాళేశ్వరం బ్యారేజ్, చెక్ డ్యాంలు, బ్రిడ్జిలు నాసిరకంతో నిర్మించి పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. గత ప్రభుత్వ కట్టడాల పైన విజిలెన్స్ అధికారులు విచారణ జరిపి వెంటనే గత ప్రభుత్వ ప్రతినిధుల పైన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుత రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు గత ప్రభుత్వ అవినీతిపైన ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ పాత్రికేయుల సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కుదుదల వెంకన్న, ఆర్టీఏ సభ్యుడు సురేష్, కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు శంకర్, పర్వవేన మోహన్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన "ఎమ్మెల్యే కవ్వంపల్లి" పై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదు

**సూర్య, ఇల్లంతకుంట**

ఎన్నికల కోడ్ ఉల్లంగించిన మానకొండూరు ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణపై చర్యలు తీసుకువాలని రాజన్న సిరిసిల్ల జిల్లా గరిమా అగ్రవాల్ కు పిర్యాదు చేసినట్టు సామాజిక ఉద్య మ కారుడు, ఏమ్మార్పీఎస్ రాజన్న సిరిసిల్ల జిల్లా కో కన్వీనర్ సావనపెల్లి రాకేష్ గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుముధిని ఎన్నికల కోడ్ ఉంటుందని ఆదేశాలు జారీ చేసిన పట్టిం చుకోకుండా అధికార కాంగ్రెస్ పార్టీ మానకొండూర్ ఎమ్మెల్యే డా.కవ్వం పల్లి సత్యనారాయణ ప్రజా స్వామ్య బద్ధంగా జరుగవలసిన ఎన్నికలను,ఏక గ్రీవంగా ఎన్నుకోండి రూ.20 లక్షలు ఇస్తామని చెప్పడం,పత్రిక ప్రకటనలు, వాట్సాప్ గ్రూపులో ప్రచారం చేయడం ఎన్నికల కోడ్ ఉల్లంగించడం కాదా అని ప్రశ్నించారు.ప్రజలు చైతన్య వంతులై అధికార రాజ్యాంగ ఫలాలు సామాన్య ప్రజలకు అందేలా ఆలోచన చేయాలనీ కోరారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లాలో పోలీస్ యాక్ట్ అమలు

**- జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే**

**సూర్య రాజన్న సిరిసిల్ల**

స్థానిక స్థానిక సంస్థల ఎన్నికల నేప థ్యంలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా పరి ధిలో నెలరోజుల పాటు పోలీస్ యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ మహేష్ బి.గీతే ఒక ప్రకటనలో తెలి పారు. పోలీసు యాక్ట్ అమలులో ఉన్న సమయంలో పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు,నిరసనలు, ర్యాలిలు, పబ్లిక్ మీటింగ్ లు,సభలు,సమావేశాలు నిర్వహించరాదని ఆయన తెలి పారు.నిబంధనలకు విరుద్ధిదంగా డి.జే వినియోగించరాదన్నారు. శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా, ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించేలా చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని సూచించారు. జిల్లా ప్రజలు పోలీసు వారికి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరి రక్షణకు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని ఎస్పీ కోరారు.

# శంకరపట్నం మండలంలో బెల్ట్ దాడులు

**- అక్రమ మద్యం స్వాధీనం**

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలంలోని కేశవపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం పోలీసులు అక్రమ మద్యం విక్రయాలపై దాడులు చేపట్టారు. కన్నాపూర్‌కు చెందిన పంజాల రమేష్, పంజాల సత్యనారాయణ, లింగాపూర్‌కు చెందిన పచ్చిమట్ల నారాయణ నిర్వహిస్తున్న కింది బెల్ట్ షాపులను అధికారులు గుర్తించి రైడ్ చేశారు.దాడుల సమయంలో సుమారు రూ.21,000 విలువైన అక్రమ మద్యం స్వాధీనం చేయబడింది. ఈ ఘటనలపై స్థానిక ఎస్ఐ శేఖర్ రెడ్డి కేసులు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసులు అక్రమ మద్యం విక్రయాలపై కఠిన చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

# నారు మడికి రాత్రి పూట నిండుగా నీరు పెట్టాలి

**- మండల వ్యవసాయాధికారి యోగిత**

**సూర్య - కథలాపూర్**



నారుమడికి రాత్రి పూట నీరు నిండుగా పెట్టి మరుసటి రోజు ఉదయం తీసివేసి వెచ్చని నీటిని పెట్టాలని మండల వ్యవసాయాధికారి యోగిత అన్నారు. మండలంలోని బొమ్మేన లో గురువారం రైతులకు నారుమడి చలి తీవ్రత పై అవగాహన కల్పించారు. రాత్రి ఉష్ణోగ్రతలు 12సెల్సియస్ కంటే తక్కువగా ఉన్నప్పుడు నారు సరిగ్గా ఎదక పోవడం, ఎర్రబడి చనిపోవడం జరుగుతుందని అన్నారు.2 గుంటల నారు మడిలో నత్రజని, పొటాష్ ఎరువులతో పాటు 2 క్వింటాళ్ల మాగిన పశువుల ఎరువు గాని, కోళ్ల ఎరువు వేసి కలియ దున్నాలని పేర్కొన్నారు.భాస్వరం ఎరువును రెట్టింపు మోతాదులో వేసుకోవాలని సూచించారు. చలి తీవ్రతను అధిగమించడానికి నారుమడి చుట్టు వెదురు కర్రలతో ఊతం ఇచ్చి పలుచని పాలిథిన్ కవర్లు సాయంత్రం వేళల్లో కప్పి ఉంచి మరుసటి రోజు ఉదయం తీసివేయాలని అన్నారు. నారు మడి ఆరోగ్యంగా ఎదగడానికి 1కిలో యూరియాకి 2గ్రాముల కార్బెండిజం, మంగోజెబ్ మిశ్రమ మందును పిచికారి చేయాలని అన్నారు.ఈ సందర్భంగా ఎ ఇ వో మౌనిక,రెత్తులు బలుసు మల్లయ్య, జుంబర్తి నర్సు,గంగారాం,పిడుగు భూమరెడ్డి తదితరులు ఉన్నారు.

# పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి

**- నామినేషన్ల స్వీకరణకు 4 క్లస్టర్లు**

**- ఎంపీడీవో పద్మజ**

**సూర్య జూలపల్లి**




గ్రామ పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన సందర్భంగా మండలంలోని 13 గ్రామపంచాయతీలకు నామినేషన్ వేయడానికి 4 క్లస్టర్లను ఏర్పాటు చేశారు. ఈనెల 30వ తేదీ నుంచి డిసెంబర్ 2వ తేదీ వరకు ఉదయం నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సర్పంచ్,వార్డు మెంబర్ అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించబడతాయి.డిసెంబర్ 3వ తేదీన నామినేషన్ల పరిశీలన,అభ్యర్థుల జాబితా ప్రదర్శన, నామినేషన్ల ఉపసంహరణ డిసెంబర్ 6వ తేదీన,పోలింగ్ డిసెంబర్ 14వ తేదీన నిర్వహించబడుతుంది.నామినేషన్ల స్వీకరణ ఈ దిగువ క్లస్టర్లలో రిటర్నింగ్ అధికారులు నామినేషన్లు స్వీకరిస్తారు. 1.జూలపల్లి క్లస్టర్ :జూలపల్లి, కోనరావుపేట, అబ్బాపూర్ 2.కుమ్మరికుంట క్లస్టర్ : కుమ్మరికుంట, బాలరాజుపల్లె, కీచులాటపల్లె 3. తెలుకుంట క్లస్టర్ : తెలుకుంట, పెద్దాపూర్, నాగులపల్లె, చీమల పేట 4. కాచాపూర్ క్లస్టర్ : కాచాపూర్,వడ్కాపూర్, వెంకట్రావుపల్లి గ్రామాల వార్డ్,సర్పంచ్ అభ్యర్థుల నుండి నామినేషన్ పత్రాలు స్వీకరిస్తారు.ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఎంపీడీవో పద్మజ తెలిపారు.